4th ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు


5 ఏళ్లలో మీ డబ్బు రెట్టింపు..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 18 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 17/ పేజీలు : 8 / వెల : రూ.5/-



## శ్రీవారి భక్తులకు అలర్ట్..!!

**రేపటి నుంచే మే నెల దర్శన టికెట్లు విడుదల**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి భక్తులు అలర్ట్ కావాల్సిన సమయం వచ్చేసింది.. రేపటి నుంచి ఈ నెల 24వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో మే నెల శ్రీవారి దర్శనానికి సంబంధించిన టికెట్లను విడుదల చేసేందుకు సిద్ధమైంది తిరుమల తిరుపతి దేవస్థానం

2

## 'జీబీఎస్'పై ఆందోళన వద్దు

- గులియన్ బారీ-సిండ్రోమ్(జీబీఎస్) వ్యాధిపై ఎలాంటి ఆందోళన అవసరం లేదు
- జీబీఎస్ రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నాం...
- జీబీఎస్ రోగులకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయి
- చికిత్స తీసుకోకుండానే చాలావరకు వ్యాధి తగ్గిపోతుంది
- రాష్ట్రంలో 43 జీబీఎస్ కేసులు నమోదు..ప్రస్తుతం 17 మంది చికిత్స పొందుతున్నారు
- ఈ వ్యాధి సోకడానికి కారణాలు, దారితీసే పరిస్థితులను గుర్తించాలి
- ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

## 'కోడ్' అమలులో లేని జిల్లాల్లో...

# కొత్త రేషన్ కార్డులివ్వండి..!

**సీఎం రేవంత్ ఆదేశం**

- కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే చర్యలు చేపట్టాలి
- పౌరసరఫరాల శాఖ అధికారులతో జరిపిన సమీక్షలో కీలక ఆదేశాలు జారీ
- అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందే..
- రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నది
- ఈ కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలి
- కొత్త కార్డులకు సంబంధించి పలు డిజైన్లను సీఎం పరిశీలించాం..
- ఇప్పటికే లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి..
- మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి



**హైదరాబాద్:** కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ అధికారులతో జరిపిన సమీక్షలో కీలక ఆదేశాలు జారీ చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున.. ఈ కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొత్త కార్డులకు సంబంధించి పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. ఇప్పటికే లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కొత్త వారితో పాటు కార్డులు ఉన్నవారు సైతం కొత్తగా సభ్యులను చేర్చేందుకు దరఖాస్తులు చేస్తున్నారు. ఈ విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు.


## కుంభమేళాలో మంత్రి...

# నారా లోకేశ్ దంపతులు

**కుమారుడితో సెల్ఫీ**

- మహా కుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు..
- పుణ్య స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు
- నిజమైన ఆశీర్వచనం లభించిందంటూ 'ఎక్స్'లో పోస్టు
- కుంభమేళాకు సామాన్యభక్తులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రముఖులు

ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పుణ్యస్నానాలు చేశారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. పితృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు.



ఏపీ మంత్రి నారా లోకేశ్ ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో పర్యటించారు. మహా కుంభమేళాలో తన సతీమణితో కలిసి త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో పుణ్య స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులిచ్చారు. అనంతరం నిజమైన ఆశీర్వచనం లభించిందంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా తన తనయుడు నారా దేవాంశ్‌తో కలిసి కుంభమేళాలో దిగిన సెల్ఫీని షేర్ చేసుకున్నారు. మరోవైపు, ప్రయాగ్‌రాజ్‌లో

..2వ పేజీలో



## వల్లభనేని వంశీని పరామర్శించనున్న

# వైఎస్ జగన్..

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు.. ఆ తర్వాత కోర్టులో హాజరుపర్చగా.. 14 రోజుల రిమాండ్ విధించారు న్యాయమూర్తి.. కిడ్నాప్, బెదిరింపుల కేసులో వంశీని అరెస్ట్ చేసినట్టు పోలీసులు పేర్కొన్నారు.. ఆయన రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలను ప్రస్తావించారు.. 14 రోజుల రిమాండ్ విధించడంతో.. విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.. అయితే, రేపు వల్లభనేని వంశీని పరామర్శించనున్నారు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. విజయవాడ జిల్లా జైలులో కిడ్నాప్ కేసులో రిమాండ్ లో ఉన్న వల్లభనేని వంశీని ఆయన రేపు కలుస్తారు.. ఇప్పటికే వంశీ భార్య పంకజశ్రీని ఫోన్‌లో పరామర్శించిన జగన్.. ఆమెకు భరోసా ఇచ్చారు.. వంశీ అరెస్ట్ రోజు జరిగిన పరిణామాలను అడిగి తెలుసుకున్నారు.. రేపు ఉదయం 10.30 గంటలకు పలువురు వైసీపీ నేతలతో కలిసి విజయవాడ జిల్లా జైలుకు వెళ్లనున్న వైఎస్ జగన్.. ములాఖత్‌లో వల్లభనేని వంశీని


..2వ పేజీలో

## వ్యాధి నిర్ధారణ పరీక్షలపై...

# దృష్టి పెట్టాలి..!!

- జీబీఎస్‌పై సీఎం సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు
- ఏపీలో 17 జీబీఎస్ కేసులు నమోదు అయ్యాయి..
- అనధికారంగా ఈ సంఖ్యలో ఎక్కువగానే ఉంటుందని అంచనా
- ఈ వ్యాధి అంటువ్యాధి కాదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరంలేదు
- అలర్ట్ అయిన ఏపీ ప్రభుత్వం.. ఎప్పటికప్పుడు పరిస్థితిపై ఆరా తీస్తోంది
- జీబీఎస్ కేసులు వ్యాధి లక్షణాలపై అధికారులతో చర్చలు..
- ఈ వ్యాధి కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలి
- ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు.. వ్యాధి నిర్ధారణ పరీక్షలపై దృష్టి పెట్టాలి
- వైద్య ఆరోగ్య శాఖ ప్రజలకు అవగాహన కల్పించాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఆంధ్రప్రదేశ్‌లో గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) కేసులు టెన్షన్ పెడుతున్నాయి.. నిన్నటికి నిన్న గుంటూరు జీజీహెచ్ లో ఓ వృద్ధురాలు జీబీఎస్ వ్యాధి లక్షణాలతో మృతి చెందడం కలకలం రేగింది.. అయితే, అధికారుల లెక్కల ప్రకారంలో ఏపీలో 17 జీబీఎస్ కేసులు నమోదు అయ్యాయి.. అనధికారంగా ఈ సంఖ్యలో ఎక్కువగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు.. అయితే, ఈ వ్యాధి అంటువ్యాధి కాదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని చెబుతున్నా.. ప్రజల్లో మాత్రం ఆందోళన నెలకొంది.. ఈ నేపథ్యంలో.. అలర్ట్ అయిన ఏపీ ప్రభుత్వం.. ఎప్పటికప్పుడు పరిస్థితిపై ఆరా తీస్తోంది.. మరోవైపు.. ఈ రోజు జీబీఎస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. జీబీఎస్ కేసులు వ్యాధి లక్షణాలపై అధికారులతో చర్చించారు.. ఈ వ్యాధి కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు.. వ్యాధి నిర్ధారణ పరీక్షలపై దృష్టి పెట్టాలని సూచించారు.. ఇంజక్షన్ కూడా అందుబాటులో ఉంచాలని.. వైద్య ఆరోగ్య శాఖ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..




ఈ సమావేశంలో మంత్రి సత్య కుమార్ యాదవ్, సీనియర్ ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 'జీబీఎస్'పై ఆందోళన వద్దు

### గులియన్ బారీ-సింద్రోమ్(జీబీఎస్) వ్యాధిపై ఎలాంటి ఆందోళన అవసరం లేదు

### జీబీఎస్ రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నాం.....జీబీఎస్ రోగులకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయి

### చికిత్స తీసుకోకుండానే చాలావరకు వ్యాధి తగ్గిపోతుంది...రాష్ట్రంలో 43 జీబీఎస్ కేసులు నమోదు..ప్రస్తుతం 17 మంది చికిత్స పొందుతున్నారు

### ఈ వ్యాధి సోకడానికి కారణాలు, దారితీసే పరిస్థితులను గుర్తించాలి... ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**గులియన్ బారీ-సింద్రోమ్(జీబీఎస్) వ్యాధిపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.**

**అమరావతి :** గులియన్ బారీ-సింద్రోమ్(జీబీఎస్) వ్యాధిపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. సచివాలయంలో ఆయన ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జీబీఎస్ రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. జీబీఎస్ రోగులకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. చికిత్స తీసుకోకుండానే చాలావరకు వ్యాధి తగ్గిపోతుందని చెప్పారు. "రాష్ట్రంలో 43 జీబీఎస్ కేసులు నమోదు కాగా.. ప్రస్తుతం 17 మంది చికిత్స పొందుతున్నారు. గతేదాది, ఈ ఏడాది కలిపి మొత్తం రోగుల పూర్వాపరాలను పరిశీలించి.. ఈ వ్యాధి సోకడానికి కారణాలు, దారితీసే పరిస్థితులను గుర్తించాలని వైద్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించాం. ఎప్పటికప్పుడు పరిస్థితులపై సమీక్షిస్తున్నాం. రాష్ట్రంలో




జీబీఎస్ బాధితులకు అందించేందుకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు ఉన్నాయి. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ వ్యాధి సోకినా 85 శాతం చికిత్స అవసరం లేకుండా తగ్గిపోతుంది. 15 శాతం మాత్రం ఇంజెక్షన్లు ఇవ్వాల్సిన అవసరం వస్తుంది. "రాష్ట్ర వ్యాప్తంగా ఇంజెక్షన్లు సరఫరా చేస్తున్నాం. అనంతపురం, గుంటూరు, కడప, కాకినాడ, రాజమహేంద్రవరం, విశాఖ జీజీహెచ్‌లలో 749 ఇంజెక్షన్లు ఉన్నాయి. అదనంగా మరో 469 ఇంజెక్షన్లు ఉన్నాయి. వీటిలో 425 ఇంజెక్షన్లను లభ్యత లేని ఇతర జీజీహెచ్‌లకు తరలిస్తున్నాం. అవసరం మేరకు అదనంగా ఈ ఇంజెక్షన్లను కొనుగోలు చేస్తాం. ఈ వ్యాధి బారిన పడినవారికి చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. "ఒక్కో ఇంజెక్షన్ ధర రూ.20వేలు చొప్పున ఉంటుంది. అలాంటివి రోజుకు ఐదు ఇంజెక్షన్లు ఇవ్వాలి. మొత్తంగా ఐదు రోజుల పాటు అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఖర్చు గురించి ఎక్కడా ఆలోచించకుండా.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు తగినన్ని ఇంజెక్షన్లను అందుబాటులో ఉంచుతోంది" అని మంత్రి సత్యకుమార్ వివరించారు.

## కుంభమేళాలో మంత్రి
# నారా లోకేశ్ దంపతులు..

**(మొదటిపేజి తరువాయి)** కొనసాగుతున్న కుంభమేళాకు సామాన్యభక్తులతో పాటు ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఆదివారం ఒక్కరోజే సాయంత్రం 6 గంటల వరకు 1.36కోట్ల మంది భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది. దీంతో నిన్నటివరకు మొత్తంగా 52.83కోట్ల మంది కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపింది.

## వల్లభనేని వంశీని పరామర్శించనున్న వైఎస్ జగన్..


**(మొదటిపేజి తరువాయి)** కలిసి పరామర్శించనున్నారు.. కాగా, ఇప్పటికే పలు కేసుల్లో అరెస్ట్ అయిన వైసీపీ నేతలను కూడా వైఎస్ జగన్ పరామర్శిస్తూ.. వారికి ధైర్యాన్ని చెబుతూ.. భరోసా ఇస్తూ వస్తోన్న విషయం విదితమే..

# శ్రీవారి భక్తులకు అలర్ట్..!!

**(మొదటిపేజి తరువాయి)** (టీటీడీ).. అందులో మొదటగా.. రేపు ఉదయం అనగా ఫిబ్రవరి 18వ తేదీ మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు లక్కిడిఫ్ విధానంలో కేటాయించే ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల కానున్నాయి.. ఇక, 21వ తేదీ ఉదయం ఆర్జిత సేవలైన కళ్యాణోత్సవం, ఉంజల్ సేవా, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవా టిక్కెట్లు విడుదల కానున్నాయి.. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవా టికెట్లు విడుదల చేసేందుకు షెడ్యూల్ విడుదల చేసింది టీటీడీ.. 22వ తేదీ ఉదయం 10 గంటలకు అంగప్రదక్షణ టిక్కెట్లు విడుదల చేయనుండగా.. అదే రోజు 11 గంటలకు శ్రీవాణి దర్శన టికెట్లు విడుదల కానున్నాయి.. ఇక, మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధుల, వికలాంగుల దర్శన టికెట్లు విడుదల చేయనున్నట్టు టీటీడీ ప్రకటించింది.. 24వ తేదీ ఉదయం 10 గంటలకు 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు విడుదల కాబోతున్నాయి.. ఇక, 24వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు వసతి గదుల కోటా విడుదల చేయనున్నట్టు వెల్లడించింది టీటీడీ..

# 5 ఏళ్లలో మీ డబ్బు రెట్టింపు..

**రూ.లక్ష పెట్టుబడికి రూ.3.48 లక్షల రాబడి!**



**ఐదు సంవత్సరాలలో పెట్టుబడిని రెట్టింపు చేశాయి మ్యూచువల్ ఫండ్ పథకాలు. ఈ నిధులు ఉత్తమ రాబడిని ఇచ్చాయి. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల లో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి పెరుగుతోంది..**

గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి పెరుగుతోంది. ఈ పొదుపు అలవాటు ముఖ్యంగా యువతలో విస్తృతంగా వ్యాపించింది. ఈ పథకాలలో పెట్టుబడి పెట్టడానికి మధ్య వయస్కులైన పురుషులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని అధ్యయనాలు కూడా సూచిస్తున్నాయి. ఈ పరిస్థితిలో ఉత్తమ రాబడిని ఇచ్చిన SBI మ్యూచువల్ ఫండ్లను పరిశీలిద్దాం.

# ఇసుక దందాపై సీఎం రేవంత్ సీరియస్

### - తాట తీయాలని అధికారులకు ఆదేశం

**తెలంగాణలో ఇసుక దొంగలపై రేవంత్ సర్కార్ ఉక్కుపాదం మోపనుంది. అక్రమ రవాణతో... సర్కార్ ఖజానా గండి కొడుతున్న ఇసుకాసురుల భరతం పట్టేందుకు రెడీ అయ్యింది. ఓవర్ లోడ్‌లు, దొంగ బిల్లుతో... దండుకుంటున్న ... ఇసుక దందాకు బ్రేక్ వేయసేందుకు రంగం సిద్ధం చేసింది రేవంత్ సర్కార్.**

తెలంగాణలో ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారు. వాగు కనిపిస్తే చాలు తవ్వేస్తున్నారు. రాత్రి,



పగలు అన్న తేడాలేకుండా యదేచ్ఛగా ఇసుక దందాకు తెగపడుతున్నారు. ఈ జిల్లా , ఆ..జిల్లా అన్న తేడా లేకుండా ఇసుకాసురులు. ఇసుక రీచ్‌లను మింగేస్తున్నారు. దీంతో సర్కార్ ఖజానాకు గండికొడుతున్నారు. తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, పాలమూర్ జిల్లాల్లో ఇసుక రీచ్‌లు ఉన్నాయి. వీటిలో ఇసుక తవ్వాలంటే. టిజీఎండీసీ అనుమతులు అవసరం. ఇసుక కొనుగోళ్ల ప్రక్రియ అంతా టిజీఎండీసీ అద్వర్యంలో అది కూడా ఆన్ లైన్ లో జరగాలి. అయితే. టిజీఎండీసీ వెబ్ సైట్‌లో ఓపెన్ కాకుండానే చాలా చోట్ల ఇసుక తరలిపోతుంది. ఉమ్మడి కరీంనగర్ లోని తాడిచర్ల బ్లాక్ 1, తాడిచెర్ల బ్లాక్ 2, ఖమ్మపల్లి, ఉటూరు. సూర్యపేట్ జిల్లా వంగమర్తి, ములుగు ఇలా ప్రతి ఇసుక రీచ్‌ల నుంచి ప్రతి రోజు వందల కొద్ది లారీలు ఇసుకను తరలిస్తున్నారు. దొంగ బిల్లు, ఓవర్ లోడ్‌లతో. దోచేస్తున్నారు. ఇలా కోట్ల రూపాయల విలువపై ఇసుకను సాండ్ కేటుగాళ్ళు దోచుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు రావల్సిని ఆదాయానికి గండి కొడుతుండటంతో రేవంత్ సర్కార్ సీరియస్ గా తీసుకుంది.

**దొంగ చాటుగా రవాణా** ఇసుక ద్వారా సర్కార్ కు ఏడాదికి 6వేల కోట్లకు పైగా. ఆదాయం రావాల్సి ఉంది. అంతేకాదు.. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇసుక అవరం ఎంతో ఉంది. ఇలా విలువైన కొందరు దందాగా చేసుకోవడంపై. సర్కార్ సీరియస్ తీసుకుంది. రాష్ట్రంలో జరుగుతున్న అక్రమా ఇసుక రవాణపైఉక్కుపాదం మోపాలని డిసైడ్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. గత మైనింగ్ సమీక్షలతో ఇందిరమ్మ ఇండ్లుకు ఉచిత ఇసుక ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి దీనికి సంబంధించి అధికారులు ఆదేశాలు కూడా జారి చేశారు. అయినా ఇసుక దందా కొనసాగు తుండటంతో. ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను స్పష్టమైన ఆదేశాలు జారి చేశారు. ఇసుక రీచ్ లను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు చేపట్టాలని ఆదేశించిన సీఎం ఇసుక అక్రమ దందాకు పాల్పడుతన్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్కార్ ఖజానాకు గండికొడుతున్న వారికి. సహకరించవద్దని. ప్రజా ప్రతినిధులకు సైతం గతంలోనే సీఎం సూచించన సంగతి తెలిసిందే. మొత్తానికి రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణను అరికట్టకపోతే. ఇటు ఖజానాకు నష్టం కాకకుండా ప్రభుత్వ ప్రాజెక్టుకు సైతం ఇసుక కొరత నెలకొనే ప్రమాదం ఉంది. దీంతో అలర్ట్ యిన రేవంత్ సర్కార్ ఇసుక దొంగల తాటా తీస్తామంటుంది. అయితే.. ప్రతి చోట ఇసుక దోపిడి వెనుక ఉన్న అధికారులు, రాజకియ నాయకుల దందాలకు ఎలా బ్రేక్ వేస్తున్నందో చూడాలి.

# చికెన్ ధరలు ఢమాల్.. వెలవెల బోతున్న మాంసం షాప్‌లు

**బర్డ్ ఫ్లూ కారణంగా తెలుగు రాష్ట్రాల్లో కోళ్లు రోజుకు వేలాదిగా మరణిస్తున్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే బర్డ్ ఫ్లూ సోకి దాదాపు ఐదున్నర లక్షల కోళ్లు చనిపోయాయి. ఇక తెలంగాణలోనూ వేల సంఖ్యలో కోళ్లు మృతి చెందుతున్నాయి. కోళ్లకేకాకుండా మనుషులకు కూడా బర్డ్ ఫ్లూ సోకడంతో చికెన్ పేరెత్తితేనే జనాలు హడలెత్తిపోతున్నారు. దీంతో ఈ రోజు ఆదివారం కావడంతో కొనేవాళు లేక మాంసం దుఖాణాలు వెలవెలబోతున్నాయి..**

రెండు తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం సృష్టిస్తుంది. ఎక్కడికక్కడ కోళ్లు కుప్పలు తెప్పలుగా మృతి చెందుతున్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే బర్డ్ ఫ్లూ సోకి దాదాపు ఐదున్నర లక్షల కోళ్లు చనిపోయినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. తెలంగాణలోనూ వేల సంఖ్యలో కోళ్లు మృతి చెందాయి. కోళ్లకేకాకుండా మనుషులకు కూడా బర్డ్ ఫ్లూ సోకడంతో జనాల్లో ఆందోళన నెలకొంది. దీంతో అటు ఏపీతోపాటు ఇటు తెలంగాణలోనూ పలు జిల్లాల్లో చికెన్ తినటంపై నిషేదం విధించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమై పౌల్ట్రీ వాహనాలను సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిలిపివేస్తోంది. అంతేకాకుండా పొరుగురాష్ట్రాలైన ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి వస్తున్న కోళ్లు, బాతుల వాహనాలను అడ్డుకొని తిరిగి వెనక్కి పంపుతున్నారు. ఎక్కడైనా కోళ్లు అనారోగ్యంతో మరణిస్తే వెంటనే సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 9100797300 విడుదల చేశారు. చనిపోయిన కోళ్లను అడ్డగోలుగా పడేయకుండా సురక్షితంగా పూడ్చిపెట్టాలని



అధికారులు సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని ఓ కోళ్ల ఫారంలో శనివారం తెల్లవారుజామున ఒకేసారి 800 కోళ్లు మృతి చెందాయి. ఈ కోళ్లఫారంను నేలపట్లకు చెందిన శివ అనే వ్యక్తి కొంతకాలంగా లీజుకు తీసుకుని నడుపుతున్నాడు. ఉన్నట్టుండి ఒక్కసారిగా పెద్ద మొత్తంలో కోళ్లు చనిపోవడంతో పౌల్ట్రీ నిర్వాహకుల్లో ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న మండల పశువైద్యాధికారి పృథ్వీరాజ్ ఫారం వద్దకు చేరుకుని మరణించిన కోళ్లకు పరీక్షలు నిర్వహించారు. చనిపోయిన కోళ్లకు బర్డ్‌ఫ్లూ లక్షణాలు లేవని, మరేదైనా వైరస్ వల్ల చనిపోయి ఉంటాయని తెలిపారు. పౌల్ట్రీ రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీంతో కోళ్ల ఫాం నిర్వాహకులు మృతి చెందిన కోళ్లను భూమిలో పాతిపెట్టారు. కోళ్లు మృత్యువాత పడటంతో తీవ్రంగా నష్టపోయానని నిర్వాహకుడు శివ కన్నీరు పెట్టుకున్నాడు. వీటన్నింటి దృష్ట్యా తెలుగు రాష్ట్రాల్లో భారీగా చికెన్ విక్రయాలు తగ్గాయి. ధరలు కూడా పాతాలానికి పడిపోయాయి. బర్డ్ ఫ్లూ భయంతో అసలు చికెన్ కొనేవారే కరువయ్యారు. దీంతో ఈ రోజు ఆదివారం అయినప్పటికీ చికెన్ మార్కెట్లన్నీ ఖాళీగా వెలవెలబోతుంది. గతంలో కిలో రూ.300 పలికిన చికెన్ ప్రస్తుతం రూ.150కి చేరింది. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ కారణంగా మార్కెట్ కు వచ్చే కోళ్ల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. దీంతో మాంసం ప్రియులు కాస్త ధర ఎక్కువైనా మటన్ వైపు పరుగులు తీస్తున్నారు. మరికొందరు చేపలు, రొయ్యల కోసం పరుగులు తీస్తున్నారు. దీంతో ఈ రోజు ఎక్కడ చూసినా చేపల మార్కెట్లు జనాలతో కిటకిటలలాడుతున్నాయి.

## ఆ కుటుంబంలో లేక లేక ఆరేళ్లకు
# పుట్టిన కొడుకు..

### స్కూల్ బస్సు దిగాడు.. అంతలోనే..

**బస్‌లో క్లీనర్ లేకపోవడంతో బాలుడు జితేంద్ర దిగడం చూసుకోకుండా డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సును ముందుకు పోనిచ్చాడు.. దీంతో బస్సు టైరు బాలుడు తలపైకి ఎక్కింది.. దీంతో అక్కడికక్కడే కుప్పుకూలాడు జితేంద్ర.. తీవ్రగాయాలైన చిన్నారి అక్కడికక్కడే మరణించడంతో వెదురుపాక గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.**

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం, వెదురుపాకలో దారుణం జరిగింది. కోరుకొండ మండలం రాఘవపురంలో మూడేళ్ల చిన్నారిపై ప్రైవేట్ స్కూల్ బస్సు



ఎక్కించిన ఘటన మరువక ముందే.. మరో దారుణం చోటుచేసుకుంది. ఓ ప్రయివేట్ స్కూల్ బస్ డ్రైవర్ నిర్లక్ష్యనికి 5ఏళ్ల LKG విద్యార్ధి కుంచె జితేంద్ర అనే బాలుడు మృతి చెందాడు. పెళ్లయిన ఆరేళ్లకు లేక లేక పుట్టిన తమ కుమారుడు కళ్ళ ముందే చనిపోవడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.స్థానిక కోరుకొండలోని సిద్దార్ధ స్కూల్‌లో బాలుడు జితేంద్ర ఎల్‌కేజీ చదువుతున్నాడు.. పాఠశాలకు స్కూల్ బస్సులోనే వెళ్తున్నాడు.. అయితే.. రోజువారీ షెడ్యూల్ భాగంగా యధావిధిగా బస్సులోనే పిల్లల్ని దింపుకుంటూ వెదురుపాక చేరుకున్నాడు బస్సు డ్రైవర్.. అయితే.. బస్ లో క్లీనర్ లేకపోవడంతో బాలుడు జితేంద్ర దిగడం చూసుకోకుండా డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సును ముందుకు పోనిచ్చాడు.. దీంతో బస్సు టైరు బాలుడు తలపైకి ఎక్కింది.. దీంతో అక్కడికక్కడే కుప్పుకూలాడు జితేంద్ర.. తీవ్రగాయాలైన చిన్నారి అక్కడికక్కడే మరణించడంతో వెదురుపాక గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాలుడు మృతితో కుటుంబమంతా శోకసంద్రం మునిగిపోయింది.. ముగ్గురు అన్నదమ్ములు ఉన్న ఈ కుటుంబంలో అందరికీ ఆడపిల్లలే ఉండడం.. వాళ్లలో ఆరేళ్లకు లేకలేక పుట్టిన ఒకే ఒక్క మగ బిడ్డ అయిన జితేంద్ర మృతితో కుటుంబమంతా శోకసంద్రంలో మునిగింది. మరో 15 రోజుల్లో బాబు జితేంద్ర పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని కుటుంబ సభ్యులంతా ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటున్న తరుణంలో బాలుడు మృత్యువు ఒడికి చేరాడు.. అనుమతులు లేకపోయినా.. గతంలో కూడా డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనలు చాలా జరిగినా స్కూల్ యాజమాన్యం పట్టించుకోకపోవడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అడపాదడ అనుమతులతో గోకవరం, కోరుకొండ ప్రాంతాల్లో కనీసం పదో తరగతి కూడా పాస్ అవని టీచర్లనుగా పెట్టుకుని ఫిట్నెస్ లేని వాహనాలు నడుపుతూ కనీసం సేఫ్టీ లేకుండా విద్యార్థులను జీవితాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఫిటినెస్ లేని బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులు ఎక్కిస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని.. అధికారులు ఇప్పటికైనా స్పందించాలని సూచిస్తున్నారు.

## రోజూలానే అడవిలో తనిఖీకి వెళ్లిన సిబ్బంది..
# కనిపించింది చూసి షాక్..

వేటగాళ్లు ఏర్పాటుచేసిన ఉచ్చులో పడి వన్యప్రాణులు మృతి చెందుతున్నాయి. తాజాగా ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం అటవీ రేంజ్ పరిధిలోని కొలుకుల బీట్‌లో ఉచ్చులో చిక్కి ఓ చిరుత మృత్యువాతపడింది. ఆదివారం మధ్యాహ్నం విధులు నిర్వహిస్తున్న సిబ్బంది చిరుత కళేబరాన్ని గుర్తించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే...

నల్లమల అటవీప్రాంతంలో వన్యప్రాణుల వేటగాళ్లు రెచ్చిపోతున్నారు అడవి పందులు, జింకల కోసం ఉచ్చు బిగుస్తున్నారు ఈ క్రమంలో ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం కొలుకుల అటవీ ప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చులో చిక్కి ఓ చిరుత మృతి





చెందడం కలకలం రేపింది. దీంతో నల్లమలలో వేటగాళ్లు మళ్లీ వన్యప్రాణులను యధేచ్ఛగా వేటాడుతున్నట్టు తేలింది ఈ ఘటనతో అటవీశాఖ అధికారులు ఖంగుతిన్నారు. వేటగాళ్ల ఉచ్చులో పడి చిరుత చనిపోవడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని డాగ్ స్క్వాడ్ సాయంతో వేటగాళ్ల కోసం గాలింపు ముమ్మరం చేశారు. స్థానికులతో పాటు విలేకరులను కూడా ఘటనా స్థలానికి అనుమతించడం లేదు.

**గతంలోనూ పెద్దపులి, చిరుతల మృతి...** గత ఏడాది వెలుగోడు రేంజ్‌లో ఓ పెద్దపులి ఉచ్చులో పడి మృతి చెందిన ఘటన అందరికీ తెలిసిందే అలాగే శ్రీశైలం శిఖరం, హటకేశ్వరం సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఓ పెద్దపులి, రెండు చిరుత పులి పిల్లలు మృత్యువాత పడ్డాయి. గుంటూరు – కర్నూలు నేషనల్ హైవేపై బైర్లూటి చెక్ పోస్ట్ దగ్గర రోడ్డు దాటుతున్న చిరుతను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో చనిపోయింది గత ఏడాదిలో నల్లమల అటవీప్రాంతంలో పెద్ద పులులు, చిరుత పులులు పదుల సంఖ్యలో మృతి చెంది ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ప్రస్తుతం ఎండాకాలం సమీపిస్తుండటంతో నల్లమల అటవీప్రాంతంలో నీటి కుంటలు, సాసర్ పిట్లలో నీరు లేక చిరుతలు జనారణ్యంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**మళ్లీ రెచ్చిపోతున్న వేటగాళ్లు ఉచ్చులను గుర్తించలేని అటవీశాఖ అధికారులు...** నల్లమలలో మావోయిస్టుల ఉనికి ఉన్నంత వరకు వన్యప్రాణుల వేటగాళ్లు అసలు అటువైపే వచ్చేవారు కాదు అయితే ప్రస్తుతం నల్లమలలో మావోయిస్టులు లేకపోవడంతో గత కొన్నేళ్లుగా నల్లమలలో వన్యప్రానుల వేటగాళ్లు రెచ్చిపోతున్నారు నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రానులను యధేచ్ఛగా వేటాడుతున్నట్టు అనుమానాలున్నాయి అడవి పందులు, జింకల కోసం ఉచ్చులను వేస్తూ నీరు ప్రవహించే ప్రాంతాలలో వన్యప్రాణులను వేటాడుతున్నారు వాటి మాంసంను జోరుగా విక్రయాలు చేస్తున్నారు మరోవైపు అడవిలో విధులు నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు వేటగాళ్ళ ఉచ్చులను తొలగించడంలో విఫలం చెందినట్టు కనిపిస్తోంది మరో వైపు వన్యప్రాణులను వేటగాళ్లను నామమాత్రంగా పట్టుకోని కేసులు పెడుతున్నరన్న ఆరోపణలు ఉన్నాయి నల్లమలలో వేటగాళ్ల కదలికలను కనిపెట్టి వారికి గ్రామాల్లో సహకారం లభించకుండా చేసే విధంగా అటవీశాఖ అధికారులు గ్రామస్థులకు అవగాహన కల్పిచడంలో విఫలమవుతున్నారు.

### ఏపీ అంగన్వాడీ వర్కర్స్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు

## ధర్నాలో పాల్గొన్న జిల్లా నాయకురాలు నిర్మలమ్మ

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** సిఐటియు నాయకురాలు రాజ్యలక్ష్మి శైలజ నర్సమ్మ పెద్దక్క నగర సిఐటియు కార్యదర్శి తాళ్ల రమేష్ బాబు, ధర్నా ర్యాలీ సిడిపిఓ ఆఫీస్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి కొద్ది సమయం రౌండప్ చేసి మానవహారంగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ ధర్నా ముఖ్య ఉద్దేశం అంగన్వాడీలకు నెలకు కనీస వేతనం 26000గా ఇవ్వాలని గ్రాజిటీ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా గ్యాస్ గవర్నమెంట్ ఫ్రీగా ఇవ్వాలని టిఏడీఏలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న ప్రస్తుత బిల్లులన్నీ ఇవ్వాలని కోరడమైనది ఈ కార్యక్రమమునకు జిల్లా సహాయ కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు కూడా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తప్పక కనీస వేతనం 26,000 ఇవ్వాలని అదేవిధంగా గ్రావిటీ చనిపోయిన కార్మికులకు మట్టి ఖర్చులకు డబ్బు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న వెంటనే తక్షణమే విడుదల చేయాలని సిడిపిఓ ఆఫీస్ వెనుక భాగంలో మీటింగ్ సమయాల్లో టీచర్లను కింద కూర్చోబెట్టి ప్రభుత్వం ప్రతిపాదించే సబ్జెక్టుని టీచర్లు అవలంబింప చేసే విధంగా మీటింగ్లో తప్పక అంగన్వాడీ టీచర్లకు కూడా కుర్చీలు కూర్చున్న బెట్టి వారికి సబ్జెక్టు చెప్పవలసి ఉన్నది చిన్న చూపుగా కింద కూర్చోబెట్టడం అనేది దారుణం అంతేకాకుండా స్టాండర్డ్ గా ఆరడుగుల బండలు వేయించి రేకుల షెడ్లు ఎత్తులో వేయించి ఫ్యాన్లు సౌకర్యం కల్పిస్తూ మీటింగ్లు నియమిస్తే బాగుంటుందని వారు డిమాండ్ చేశారు సోమవారం రోజు పూర్తిస్థాయిలో అంగన్వాడి ధర్నా ర్యాలీ విజయవంతమైనది గత ప్రభుత్వాలు మీ మినిట్స్ లో డిమాండ్స్ కనబరిచి అమలు చేయకుండా వారి పబ్బం గడుపుకొని వారు వెళ్లిపోయారని ప్రస్తుతం ఉన్న పాలకులు దీని చర్యలు చేపట్టి వారికి న్యాయం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్ చేస్తూ రాబోయే కాలంలో ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోకుంటే ఈ ప్రభుత్వాలపై పోరాటాలను మరింతృత్వం చేస్తామని సిఐటియు గా హెచ్చరించడం అయినది.




### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

## శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఉండవల్లి శ్రీదేవి

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజా విజయం కోసం మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఎన్టీ ఆర్ జిల్లాకొండపల్లి మున్సిపాలి టీలో ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకురాలు ఉండవల్లి శ్రీదేవి తో కలిసి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సోమవారం పాల్గొన్నారు. కొండపల్లిలోని డిఏవి పబ్లిక్ స్కూల్, బాలికోన్నత పాఠశాలల్లో పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా కి తొలి ప్రాధాన్యత ఓటును 1 అంకెపై వేసి భారీ మెజార్టీ ఇవ్వాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. మూడు పర్యాయాలు శాసనసభ్యునిగా ఒక పర్యాయం మంత్రిగా ఆలపాటి రాజా విశేషమైన సేవలు అందించారని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల్లో 5 పార్లమెంటు నియోజకవర్గాలు, 33 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరుగుతున్నందున శ్రీ ఆలపాటి రాజా వ్యక్తిగతంగా వచ్చి అందర్నీ కలవలేకపోతున్నారని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి జరుగుతుందన్నారు. ఆలపాటి రాజా ది బ్యాలెట్ పేపర్ లో మొదటి నెంబర్ అని గుర్తు చేశారు. మొత్తం మూడు ప్రాధాన్యత ఓట్లు ఉంటాయని కానీ ఆలపాటి రాజా కి మాత్రం తొలి ప్రాధాన్యత ఓటును ఒక్కటి మాత్రమే 1 అంకె వేయాలని అభ్యర్థించారు. కొట్టివేతలు లేకుండా స్పష్టంగా 1 అంకె వేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత జరగనున్న ఈ ఎన్నికలను కూటమి కుటుంబ సభ్యులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. సమిష్టిగా పని చేయాలన్నారు. ఆలపాటి రాజా కి అఖండ మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### బయ్యారంలో ఘనంగా...

## పెద్దగట్టు లింగమంతుల జాతర- భక్తులు పూజలు

**మహబూబాబాద్ ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** బయ్యారం మండల కేంద్రంలోని జగ్గు తండ పంచాయతీ పరిధిలో పాకాల వాగు సమీపంలోని పెద్దగట్టు లింగమంతుల జాతర సోమవారం భక్తులు దేవాలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. యాదవులకు ఆరాధ్య దైవమైన లింగమంతుల దేవుడికి ప్రత్యేకంగా పూల గంపలతో, గజ్జెల లాగులు ధరించి శివనామస్మరణలో లింగమయ్య తలుచుకుంటూ ..గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆదివారం రాత్రి యాదవ్ భక్తులు, మహిళలు లింగమంతుల గుడికి చేరుకొని చౌడమ్మ, నాగదేవత కు వారి మొక్కులు నిర్వహించారు. సోమవారం తమ బంధువులతో ఇష్టం బంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మండలంలో పలు గ్రామాల నుండి బారీ ఎత్తున తరలి వచ్చి పూజలు నిర్వహించారు.



## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

**అశ్వాపురం ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో గల మానవ నియ వృద్ధాశ్రమంలో గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు జరిగినాయి. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కెసిఆర్ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని, మనకు తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని, రైతుల జీవితంలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చిన రైతుల పక్షపాతి అని, వృద్ధులు వికలాంగులు వితంతువులు పింఛన్లు పెంచి వాళ్ల గుండెల్లో శిరసాయిగా నిలిచిపోయారని కొనియాడున్నారు.



# జాతీయ జెండాకు అవమానం..!

### రుద్రవరంలోని ప్రాంతీయ పశు వైద్యశాల ఆవరణలో షెడ్డు కు కట్టివేసి ఉంచిన జాతీయ జెండా..!

**రుద్రవరం ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** మండల కేంద్రం రుద్రవరం లోని ప్రాంతీయ పశువైద్యశాల ఆవరణలో జాతీయ జెండాను అవమానించే విధంగా జాతీయ జెండాను ఎగుర వేయకుండా అలాగే షెడ్డు కు కట్టివేశారు. జాతీయ జెండాను ఎవరైనా జాతీయ నాయ కులు మృతి చెందిన సందర్భాలలో లేదా ఆగస్టు 15, జనవరి 26 తేదీలలో ఎగురవేస్తారు. కానీ ఇందుకు విరుద్ధంగా రుద్రవరంలోని ప్రాంతీయ పశు వైద్యశాల ఆవరణలో ఉన్నటువంటి పశు వైద్యశాలలో జాతీయ జెండాను అవమానించే విధంగా అధికారులు ఎగురవేయకుండా షెడ్డు కు అలాగే కట్టి ఉంచడంతో జాతీయ జెండా రెపరెపలాడకుండా అలాగే కిందికి ఉండడంతో పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులు జాతీయ జెండాను అవమానించే విధంగా ఇలా కట్టివేయడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు ఇటువంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులను

## అందుకుంటున్న పురుషోత్తముడు

**సిబెళగల్ ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో నేడు సోమవారం కావడంతో మండల తాహసిల్దార్ పురుషోత్తముడు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు ఫిర్యాదులను అందించారు. మండల తహశీల్దార్ పురుషోత్తముడు మాట్లాడుతూ నేడు మండల రెవన్యూ కార్యాలయాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 4 దరఖాస్తులు వచ్చాయని అందులో రేసర్వే జరిగిన సమయంలో పట్టా భూములు, ఇనాం భూములు, ప్రభుత్వ భూములు అని వచ్చాయని వాటిని పరిష్కరించమని దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అలాగే ఇనగండ్ల గ్రామంలో గడ్డివాములు కాల్చిన ఘటనకు ప్రభుత్వం సహాయం అందించాలని నష్టపోయిన రైతు దరఖాస్తు సమర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ పురుషోత్తముడు, మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూసర్వే...

## రైతులకు అవగాహన

**దేవరపల్లి ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ సర్వే ప్రోజెక్ట్ లో భాగంగా దేవరపల్లి మండలం, చిన్నాయగూడెం గ్రామం లో రీ సర్వే లో జరుగుతున్నందున రీ సర్వే గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు తహసిల్దార్, దేవరపల్లి రాజ్యలక్ష్మి , డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, మండల సర్వేయర్ దిల్లేష్, వీఆర్వో , గ్రామ సర్వేయర్, రీ సర్వే టీంలు, గ్రామ పెద్దలు, రైతులు ర్యాలీ లో పాల్గొన్నారు. తదనంతరం గ్రామ సభ ఏర్పాటు చేశారు.



### గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ పిల్లలకు ముఖ్యంగా కంటికి చూపు కనిపించకపోవడానికి కారణాలు ఎక్కువగా సెల్ఫోన్ చూడటమే అలాగే పిల్లలు బయట ఆడుకున్న తర్వాత చేతులు శు భ్రపరుచుకోకుండా కళ్ళు నొప్పుకోవడం వలన ఆ డస్ట్ వల్ల కూడా కంటి చూపు సమస్యలు ఎక్కువగా రావచ్చు పిల్లలందరికీ నేను ఒకటే చెప్తున్నాను మీ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకొని మీ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పిల్లలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చదువుకోవడానికి ఎన్నో అవకాశాలు ఇస్తున్నాయి అవన్నీ ఉపయోగించుకొని పిల్లలందరూ మంచి స్థాయికి ఎదగాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. కంటిచూపుకు సంబంధించి ఆళ్లగడ్డ తాలూకాలో 11200 మందికి కంటి చూపు వైద్య పరీక్షలు చేయగా 514 మందికి ఈ అద్దాల పంపిణీ చేయడం జరిగిందన్నారు.





### కూటమి ప్రభుత్వంలో ఏ మహిళకు

## అన్యాయం జరగదు

-తెదేపా రాజంపేట పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలు దాసరిరాజు వాణి

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వల్లే మహిళలకు భద్రత ఉంటుందని తెదేపా రాజంపేట పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలు దాసరిరాజు వాణి ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొన్ని నెలలైనా చెప్పిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు తీసుకు వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి విద్యా శాఖ మంత్రి మంత్రి నారా లోకేష్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుం టున్నానని ఆమె అన్నారు గత వైసిపి రాక్షస పాలనలో మనం ఎన్నో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్న పరిస్థితులు మనకు తెలుసు ఈరోజు కూటమి ప్రభుత్వం లో మహిళలకు పెద్దపీట వేస్తూ నామినేటెడ్ పోస్టల్ లో కావచ్చు అలాగే ఇతర పోస్టులకు సంబంధించి మహిళలకు అత్యున్నత స్థానం కల్పించడం జరిగింది మహిళలను కించపరిచే విధంగా గత ప్రభుత్వంలో వైసీపీ ఎంపీ చేసిన దురాగతం మనం చూసినదే దళిత డ్రైవర్ ని చంపి డోర్ డెలివరీ చేసిన వైసిపి ఎమ్మెల్సీ ఘనత అది చూసాం దిశ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన రోజే ఆ స్టేషన్ కి కొద్ది మీటర్ల దూరంలోనే ఒక యువతిపై జరిగిన అఘాయిత్యం ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నాం మరో వైసీపీ మంత్రి అయితే గంట అరగంట అంటూ వ్యాఖ్యలు చేసి అమ్మాయిలను మహిళలను కించపరిచే విధంగా మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన తీరును కూడా మనం చూశాం ఇలా చెప్పుకుంటూ పోతే గత ప్రభుత్వ తాలూకు ఎన్నో దుర్మార్గపు చేష్టలు మనం చెప్పుకోవాల్సి వస్తుంది మహిళల భద్రత కొరకు అంటూ దిశా చట్టమని తీసుకువచ్చారు అది తీసుకొచ్చిన రోజు నుండి మహిళలపై ఆకృత్యాలు అక్రమాలు అవమానాలు ఎక్కువయ్యాయి వీటన్నిటికీ సమాధానం ఇస్తూ ప్రజలు 11 అసెంబ్లీ స్థానాలను కట్టబెట్టి మూల కూర్చోబెట్టిన కూడా కొంతమంది వైసిపి నాయకులు మహిళా నాయకుల నోర్లు అదుపులో లేకుండా పోయాయి వాస్తవాలను తుంగలో తొక్కి వారి యొక్క స్వార్థ రాజకీయాల కోసం ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగితే దానికి కారణం ప్రభుత్వం పైన వేయడం నాగరికతగా మారిపోయింది ఈ వైసీపీ నాయకులకు గుర్రంకొండ ప్యారం పల్లి లో జరిగిన ఘటన ఒక మహిళగా నేను చాలా ద్విగ్భ్రాంతికి గురయ్యాను ఈ విషయంపై వెనువెంటనే విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి వర్యులు ఉపముఖ్యమంత్రి వర్యులు విద్యాశాఖ మంత్రి వర్యులు హోం మంత్రివర్యులు జిల్లా ఎస్పీ తో మాట్లాడి బాధితురాలకి అండగా ప్రభుత్వం ఉందని వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి నిందితుడికి చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు అంతేకాకుండా బాధితురాలు తల్లిదండ్రులతో మాట్లాడి ఒక అన్నగా నా చెల్లికి నేను అండగా ఉంటానని మా యువ నాయకులు మంత్రివర్యులు నారా లోకేష్ గారు వారికి ధైర్యం కూడా చెప్పడం జరిగింది వైసిపి నాయకులు మాదిరిగా అక్కను వేధింపులు గురి చేస్తే మా అక్కని ఎందుకు ఇలా వేధించారని అడిగిన పాపానికి ఆ సోదరుడిని చిత్రహింసలకు గురిచేసిన ఘనత మీ పార్టీ నాయకులది అని గుర్తు చేస్తున్నా వైసిపిమండల జిల్లా రాష్ట్ర మహిళా నాయకురాలు మైకు ముందుకు రాగానే ఏదో పూనకం వచ్చినట్టు అర్థంపర్థం లేని వ్యాఖ్యలు చేస్తూ కొత్త రకం హాస్య రాజకీయాలకు తెరలేపుతున్నారు హాస్యపరమైన రాజకీయాలు చేయాలంటే మీకు మాత్రమే సాధ్యమని తెలియజేస్తున్నాను మహిళల భద్రత రక్షణ కల్పించే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలియజేస్తూ వాస్తవాలు తెలియకుండా శవ రాజకీయాలు ఇప్పటికీ వైసీపీ నాయకులు మారకపోతే రాబోయే రోజుల్లో మరింత అట్టడుగు స్థాయికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెదేపా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు దాసరి రాజు వాణి తెలియజేశారు.



# బిజెపి మండల నూతన కమిటీ నియామకం

### మండలంలో నూతన కమిటీ సమర్థవంతంగా పనిచేయాలి...యు.వెంకటేశ్వరరావు బిజెపి మండల అధ్యక్షుడు

**ఆత్రేయపురం ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మండల ఎన్నిక సన్నాహక కమిటీ మండల అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావు అధ్యక్షతన వారి స్వగృహమునందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి చికూరుమిల్లి శ్రీనివాసరావు, జిల్లా కన్వీనర్ ఇల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు మండల కమిటీపై దిశనిర్దేశం చేయగా, కన్వీనర్ సత్యనారాయణ పార్టీ ఇటీవల సాధించిన ప్రగతిని గూర్చి కార్యకర్తలను ఉద్దేశించి వివరించారు. అదేవిధంగా ఆత్రేయపురం మండల ఎన్నికల ఆర్వో అయినవిల్లి సత్తిబాబు గౌడ్ ఢిల్లీ సంచలన విజయం గూర్చి కార్యకర్తలకు వివరించారు. బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటన భారత విదేశాంగ విధానాల గురించి వివరించారు. అనంతరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు భారతీయ జనతా పార్టీ ఆత్రేయపురం మండల ప్రధాన కమిటీ ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా తాడాల సుబ్రహ్మణ్యం (పండు), యజ్జవరపు అప్పారావు, ఉపాధ్యక్షులుగా చంపాటి అనిల్ కృష్ణ వర్మ, కాళాబత్తుల రామచంద్రన్, అల్లు శివరామకృష్ణ, కార్యదర్శులుగా మద్దూరి నిర్మల్ కుమార్, తణుకు కొండలరావు, అత్తిలి హరిబాబు, ప్రబల రవిశంకర్, మండల పతాధికారులుగా వానపల్లి సుబ్బారావు, చిటికెన రాంబాబు, మట్ట సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీక రించిన మండల కమిటీ సభ్యులందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. మీరంతా మండల ప్రధాన కమిటీలో నూతన బాధ్య తలతో కొనసాగుతారని, ఏ విధమైన బేధా భిప్రాయాలు లేకుండా గ్రామాల్లో కార్యకర్త లను, బూత్ కమిటీల సభ్యులను అందరినీ కలుపుకొని స్నేహభావంతో ముందుకు సాగాలని, మండలం లో పార్టీ బలోపేతానికి నూతన కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని మండల అధ్యక్షుడు యు.వెంకటేశ్వరరావు తెలిపారు.



సూర్య
మంగళవారం 18 ఫిబ్రవరి, 2025

# మండల బిజెపి అధ్యక్షుడిగా సలాది

**కొవ్వూరు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** కొవ్వూరు లో పరిమి రాధాకృష్ణ కళ్యాణమండపలో కొవ్వూరు టౌన్ బిజెపి మండల కమిటీ సమావేశంలో నూతన మండల అధ్యక్షుడుగా



సలాది సందీప్ తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ప్రకటించారు. ఈ సందర్భంగా పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు రాబోయే ఎన్నికలలో కొవ్వూరు మండలానికి సంబంధించి ప్రజలను చైతన్యవంతంగా తిరిగి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడురి లక్ష్మీనారాయణ , పరిమి రాధాకృష్ణ, మురళీకృష్ణ మరియు బోడపాటి ముత్యాలరావు ఉన్నారు.

### సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఉత్తమ ఛాత్రాలయ పురస్కారం అందుకున్న

# గురురాజా స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి

**నంద్యాల ఫిబ్రవరి 17సూర్య న్యూస్ :** సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు హైదరాబాద్ నగరం నందు నిర్వహించిన అవార్డు ఫెస్టివల్ లో నంద్యాల పట్టణం ఎన్జీఓ కాలనీలోని



గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ఉత్తమ ఛాత్రాలయ పురస్కారం అవార్డును అందుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఉత్తమ డైరెక్టర్ గా ఛాత్రాలయ పురస్కార అవార్డును నంద్యాల జిల్లాలోని గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి అందుకున్నారు. హైదరాబాద్ లోని లలిత కళా తోరణం పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించిన సుచిర్ ఇండియా అవార్డు ప్రధానోత్సవంలో వరుసగా రెండోసారి ఉత్తమ డైరెక్టర్ గా ఛాత్రాలయ పురస్కారం అవార్డును పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డికి ఫౌండేషన్ చైర్మన్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రముఖ సినీ యాక్టర్ రావు రమేష్ చేతుల మీదుగా అవార్డును అందించారు. అతిథులు మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని అమలు పరుస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయిలో చేరుస్తున్న పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డికి సుచర్ ఇండియా ఫౌండేషన్ తరపున ఉత్తమ ఛాత్రాలయ పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. గత 23 సంవత్సరాలుగా విద్యారంగంలో అనేక విజయాలు సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చిన ఘనత షేక్షావలి రెడ్డి అందుకున్నారు. ఉత్తమ విద్య ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ మారుతున్న విద్యాభిప్రాణాలకు అనుగుణంగా బోధన సాగిస్తున్న డైరెక్టర్ గా పేరు ప్రఖ్యాతలు పొందారు. పురస్కార అవార్డు గ్రహీత పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ తనకు ఉత్తమ డైరెక్టర్ గా ఛాత్రాలయ పురస్కారం అందించిన సుచర్ రిండియా చైర్మన్ లయన్ కిరణ్ కుమార్ కు, పురస్కారం అందించిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు

# మద్యానికి బానిసైన వ్యక్తి మృతి



**కొవ్వూరు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని ఆరికరేవుల గ్రామంలో బొల్లా సతీష్ అలియాస్ పండు(29), భార్య(21) ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఈ క్రమంలో మద్యానికి బానిసై అవయవాలు పాడై రాజమండ్రిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు ఈ విషయం తెలియడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి ఈ సందర్భంగా కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు కనుక మద్యానికి బానిస అవ్వకుండ తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు తెలుసుకోవాలని అని అన్నారు.

# పాత్రికేయులు కొండకు... ఏపీయూడబ్ల్యూజే పరామర్శలు

**కృష్ణా బ్యూరో /బంటుమిల్లి ఫిబ్రవరి 17సూర్య న్యూస్ :** బంటుమిల్లి ఏపీయూడబ్ల్యుజె సభ్యులు ,సినియర్ పాత్రికేయులు ,ప్రవేటు వైద్యులు యోనుమల కొండ మాతృమూర్తి



యోనుమల వీర రాఘవమ్మ ( 75) అనారోగ్యంతో బాధపడుతు తుదిశ్వాస విడిచిన విషయం విధితమే .మృతురాలి కుమారుడు యోనుమల కొండ బంటుమిల్లి మండలం సేన దినపత్రిక పాత్రికేయునిగా ,బంటుమిల్లి గ్రామంలో ప్రవేటు వైద్య వృత్తిని నిర్వహిస్తున్నారు . మండల పరిదిలోని నాగేశ్వరరావు పేట గ్రామంలో ఉన్న యోనుమల కొండ ను సోమవారం ఏపీయూడబ్ల్యూజే కృష్ణాజిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ ,పెడన సీనియర్ పాత్రికేయులు ,యూనియన్ నాయకులు గంగాధర్ ,బంటుమిల్లి మండల యూనియన్ నాయకులు మాగంటి కనక చింతయ్య ,దాసరి జోజిబాబు పరమార్శించి కొండకు మనోదర్యాన్ని కల్పించారు .అలాగే ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సినియర్ నాయకులు పాలడుగుల వీరవెంకటేశ్వరరావు సతీమణికి గత కొద్దిరోజుల క్రితం గుండె ఆపరేషర్ జరగగా పెదతుమ్మిడి గ్రామంలో ఉన్న వెంకటేశ్వరరావు స్వగృహానికివెళ్ళి పరామర్శించారు .అనంతరం యూనియన్ నాయకులు పులి మల్లిఖార్జునరావు బాబాయి మృతి చెందాగా బంటుమిల్లి గ్రామంలో ని పులి మల్లిఖార్జునరావు స్వగృహనికి వెళ్ళి పరమార్శించి వారి కుటుంబసభ్యులకు మనోధ్యర్యాన్ని కల్పించారు.

## సుధాకర్ రాజు చిత్రపటానికి నివాళులర్పించిన వైసిపి కార్యకర్తలు

**రైల్వేకోడూరు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** గుంటిమడుగు సుధాకర్ రాజు ధర్మాంతరం సందర్భంగా రైల్వే కోడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఉంటే మడుగు



సుధాకర్ రాజు చిత్రపటానికి దళిత నాయకులు తుమ్మల మత్తయి దామెర్ల సిద్ధయ్య పూల మాలవేసి నివాళులర్పించారు సందర్భంగా తుమ్మల మత్తయి మాట్లాడుతూ గుంటి మడుగు సుధాకర్ రాజు మృతి రైల్వే కోడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి లో విషాదాన్ని నిలిపిందన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని రైల్వే కోడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలలో పెద్దదిక్కుగా వ్యవహరించే వారిని ఒక్కసారిగా ఉంటే మడుగు సుధాకర్ రాజు మరల వార్తని పార్టీ కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# వెనుకబడ్డ ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచండి

### ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్ర గౌడ్

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:**







రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతంగా ప్రసిద్ధి చెందింది. ఇలాంటి వెనుకబడిన ప్రాంతంలో కూటమి ప్రభుత్వం పర్యవేక్షించి ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పర్యటన గావించి అభివృద్ధికి నాంది పలకాలని ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ హొూలగుంద ఎల్లెల్సీ డిసి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, మరియు హొూళగుంద గ్రామ మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్, తెదేపా నాయకులు బాబి, మిక్కిలినేని శ్రీనివాసులు, మురళీధరాచారి, హరీష్ గౌడ, కొడాలి వేణు, అలేఖ్య హొటల్ విజయ్, మైనార్టీ తెదేపా నాయకులు అబ్దుల్ సుభాన్, శాలి మహబూబ్ బాషా, సిబిఎన్ ఆర్మీ మోయిన్, తదితరులు గుంటూరులోనే పత్తిపాడు లో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ను కోరారు. ఈ సందర్భంగా ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ మరియు ఎల్ఎల్సీ డిసి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, తెదేపా నాయకులు రాజా పంపన్న గౌడ్ తదితరులు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లోని 6 మండలాలలో ప్రతి ఒక్క మండలం కూడా అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందని అన్నారు. ముఖ్యంగా ఆలూరు నియోజకవర్గంలోని హొూళగుంద మండలం విద్య వైద్యం ఉపాధి తదితర రంగాలలో వెనుకబడి ఉందని అంతేకాకుండా స్థానికంగా ఎల్ఎల్సీ కాలువ ప్రవహిస్తున్న వేసవిలో ఈ మండలంలోని పలు గ్రామాలలో తాగునీటి కోసం కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తుందని అన్నారు. అంతేకాకుండా రోడ్డు రవాణా వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో వైద్యం కోసం ఆదోని బళ్ళారి వెళ్లాలన్న అవస్థలు పడుతూ పలుమార్లు ప్రాణాలు సైతం పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా హాలహర్వి మండలంలో కూడా ఉపాధి అవకాశాలు లేక పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం బళ్లారికి యువత వెళ్లడం విశేషమని అన్నారు. చిప్పగిరి మండలంలోని ఉపాధి తాగునీరు సాగునీరు అందక ప్రజలు అనంతపురం జిల్లా గుంటకల్ నియోజకవర్గంలో పలు పనులు చేస్తూ తమ జీవనాన్ని గడుపుతున్నారని అన్నారు. ఆస్పరి, దేవనకొండ మండలంలోనూ సాగు తాగునీటి వసతి లేక ఉన్న ఊర్లలో ఉపాధి దొరకక కర్నూలు పత్తికొండ కోడుమూరు ప్రాంతాలకు ప్రైవేటు పనులు చేయటం కోసం యువత మొగ్గుచూపుతోందని అన్నారు. ఆస్పరి దేవనకొండ ఆలూరు మండలాల్లో ఎక్కువగా టమాటా పంట విస్తారంగా పండుతోందని దీన్ని ఉన్నతాధికారులు దృష్టిలో ఉంచుకొని గతంలో ఈ మండలాలలో టమాటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఈ మండలాలలోని యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోనూ అధికంగా పలు గ్రామాలకు రవాణా వ్యవస్థ రోడ్లు లేక విద్య వైద్యం అందక ఎన్నో అవస్థలు పడుతున్నారని ముఖ్యంగా ఈ మండలాలలో రహదారులు వైద్యం విద్యపై శ్రద్ధ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు మంత్రి కొల్లు రవీంద్ర, మరియు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లను కోరారు. అనంతరం గుంటూరులోని పత్తిపాడులో ఎల్ ఎల్ సి డి సి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన ప్రింటింగ్ ప్రెస్ దీప్తి ప్రింటర్స్ ను అట్టహాసంగా ప్రారంభించారు. అంతేకాకుండా ఆలూరు నియోజకవర్గం కర్ణాటక ప్రాంతానికి అతి చేరువులో ఉండటం వల్ల ఇక్కడ అక్రమ మద్యం రవాణా కూడా అధికంగా ఉంటుందని దీనిపై కూడా గట్టి నిఘాను ఏర్పాటు చేసి అరికట్టాలని వారు సంబంధిత మంత్రికి విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి కొల్లు రవీంద్ర, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లు, నియోజకవర్గ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ , ఎల్ ఎల్ సి డి సి చైర్మన్ వెంకట శివప్రసాద్ మరియు తెదేపా నాయకులు తెలిపిన విషయాలను పరిగణనలోకి తీసుకొని వాటిని సంబంధిత శాఖ అధికారులతో చర్చించి పరిష్కరించేలా చర్యలు చేపడతామని అన్నారు .ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తులను గెలిపించాలి

### అంకంపాలెంలో ఎమ్మెల్సీ ఓట్లు అభ్యర్థించిన వాసిరెడ్డి రాంబాబు, కరటూరు నరసింహారావు

**ఆత్రేయపురం ఫిబ్రవరి 17సూర్య న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాలు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపరిచిన పేరాబత్తుల రాజశేఖరం కు మొదటి ప్రాధాన్యత



ఓటును వేసి గెలిపించాలని కొత్తపేట నియోజకవర్గం అబ్జర్వర్, వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పి.వి.జి.కుమార్ కోత్తపేట నియోజవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు కోరారు. ఆత్రేయపురం మండలం అంకంపాలెంలో ఇం టింటా తిరిగి ఓట్లు అభ్యర్థిం చారు. గ్రామం లోవున్న అన్ని స్కూలు కి వెళ్ళి ఓట్లు అభ్యర్దించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డెల్టా ప్రాజక్టు కమిటీ వైస్.చైర్మన్ కరుటూరి నరసింహరావు,అనకాపల్లి జిల్లా టీడీపీ మహిళా అధికార ప్రతినిధి, మాజీ జడ్పీటీసీ పి. సత్యవతి, బి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం గారు గామ పార్టీ అధ్యక్షులు కుదప కృష్ణమూర్తి , సర్పంచ్ ముత్తాబత్తుల రాజు, 181 వ బూత్ కన్వీనర్,సెంట్రల్ డెల్టా ప్రాజక్టు కమిటీ వైస్.చైర్మన్ కరుటూరి నరసింహరావు, మండల తెలుగు రైతు అధ్యక్షుడు వరప్రసాద్ , నియోజకవర్గ యవత ఉపాధ్యక్షుడు రవిప్రసాద్, బూత్ ప్రతినిధులు కరుటూరి వెంకటేశ్వరరావు, తీట్ల శ్రీను, తూము వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఎమ్మార్వోని కలిసిన...

# టిడిపి నాయకులు




**దేవనకొండ ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** మండల నూతన ఎమ్మార్వో టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో ప్రసాద్ రాజ్ ను టిడిపి పార్లమెంట్ మెంబర్ ఆకుల వీరేష్, మలకన్న,రాజాసాబ్, సుభాన్ శాలువతో సత్కరించి మండలంలో సమస్యలు పరిష్కరించి తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జిలు మురళి, బాలరంగుడు, మజీద్, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీ మరియు పిఠాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్

## వైయస్సార్సీపి వంగా గీతా విశ్వనాధ్ ను కలిసిన

# బీసీ సెల్ నాయకులు

**కాకినాడ బ్యూరో/ ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి



ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రమేష్ యాదవ్ సూచనలు,సలహాలు మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నియోజవర్గ కమిటీలు ఏర్పాటులో భాగంగా మాజీ ఎంపీ మరియు పిఠాపురం నియోజకవర్గం కోఆర్డినేటర్ వంగ గీతా విశ్వనాథ్ ని కలిసి పిఠాపురం నియోజకవర్గ బి.సి సెల్ అధ్యక్షులు మరియు బిసి కమిటీలు ఏర్పాటు గురించి చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథ స్పందిస్తూ ముందుగా బీసీ సెల్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను అలాగే ఈ పదవి ఎంతో నమ్మకంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి మీకు అప్పజెప్పిన%శీ%దుకు సంతోషం కానీ మీరు బిసి బడుగు బలహీన వర్గాల వారికి ప్రతి విషయంలోనూ అండగా ఉంటూ కూటమి ప్రభుత్వంలో వారికి జరుగుతున్న అన్యాయాలను నష్టాలను గ్రామస్థాయిలో వివరించి వారికి అండగా పోరాటాలు చేయాలని అవసరమైతే మేము కూడా మీతో పాటు పోరాటాలకు సిద్ధమని ఈ సందర్భంగా వారు బిసి,బడుగు,బలహీన వర్గాల వారికి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మునిసిపల్ చైర్మన్ గండేపల్లి బాబి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత గారు,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనసూయ ప్రభాకర్ మరియు కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు,అల్లి రాజబాబు యాదవ్, కాకినాడ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మరియు కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ బిసి జేఏసీ కన్వీనర్ పాల్గొన్నారు.

# తల్లిదండ్రులును వేధింపులకు గురి చేస్తున్న కన్న కొడుకు కోడలు

### వృద్ధాప్యం లోనూ తప్పని వేధింపులు

### చేతులు జోడించి నమస్కారం చేస్తున్న మాకు న్యాయం చేయండి..కొడుకు కోడలు పై చర్యలు తీసుకోండి

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆలనాపాలనా చూడాల్సిన కుమారుడే వేధింపులకు గురి చేస్తున్న ఘటన ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం ముక్కపాటి కాలనీలో వెలుగు చూసింది. కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులు వృద్ధులవడంతో కుమారుడు పట్టించుకోవడం మానేశాడు. గాలికి వదిలేయడమే కాకుండా తల్లిదండ్రులు ఉంటున్న ఇంట్లోనే ఉంటూ గొడుగులా నీడనివ్వాల్సిన కుమారుడే వేధింపులకు గురి చేయడం, వీధిపాలు చేయడానికి ప్రయత్నించడంతో విసిగిపోయిన ఆ వృద్ధ దంపతులు చివరకు పోలీసులను కూడా ఆశ్రయించారు. మాదుగుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా భార్య కరుణమ్మ కు సంవత్సరం నుండి క్యాన్సర్ అని ఆమెకు 72 సంవత్సరాలు ముగ్గురు ఆడపిల్లల తర్వాత ఒకే ఒక్క కొడుకు పుట్టాడు. అందరిపై కృప చూపుతాడని కృపారావు అని పేరు పెట్టుకున్నాం. మా మీద కృప కాదు కదా దయ కూడా చూపలేదు అని తెలిసింది. అతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు . అతనికి వేరే ఇల్లు రాసి ఇచ్చాను. ఈ ఇంట్లో కూడా ఉంటూ మమ్మల్ని బయటికి గెంటి వేస్తున్నాడు. క్యాన్సర్ తో ఉన్న నా భార్య, వృద్ధాప్యంలో ఉన్న



నేను ఎక్కడికని వెళతాము .ఎలా బ్రతుకుతాం, మమ్మల్ని అసలు పట్టించుకోవడం లేదు. తిండికి, నీళ్లకు బ్రతిమిలాడే పరిస్థితి వచ్చింది . కొడుకు, కోడలు మమ్మల్ని చాలా ఇబ్బంది పెడుతున్నారు. మా పై దాడికి కూడా పాల్పడ్డారు. ఇప్పుడున్న ఇంటి దస్తావేజులు అతని దగ్గరే పెట్టుకున్నాడని మీడియాతో తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగామని, ఆర్ డి ఓ., ఆఫీస్ కి వెళ్లి వినతి



పత్రం అందించిన ప్రయోజనం లేదన్నారు. అందుకోసమే మేము మీడియా ద్వారా ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు కు తెలియజేయాలని, ఇప్పటికైనా న్యాయం చేస్తారని చేతులు జోడించి నమస్కారం పెడుతూ న్యాయం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# మల్లన్న హుండీ ఆదాయము 2.18 కోట్లు

(శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** శ్రీశైలం మల్లన్న హుండీ లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.2,18,04,668/- నగదును రాబడిగా లభించింది. ఈ హుండీ



ఆదాయాన్ని భక్తులు గత 17 రోజులలో( 31.2 2025 నుండి 16. 2.2025 వరకు) సమర్పించడం జరిగింది. శ్రీశైల క్షేత్రంలో ఉభయ దేవాలయాల్లో నగదు తో పాటు 152 గ్రాముల 400 మిల్లి గ్రాములు బంగారం, 2 కేజీల 150 గ్రాములు వెండి లభించాయి. అదే విధంగా యుఎస్ఏ డాలర్లు- 423, మలేషియా రింగిట్స్- 108, యూకే పౌండ్స్ -20,సింగపూర్ డాలర్లు- 10, జుంబాంబే క్వచ్చస్ -120, కెనడా డాలర్లు- 50, సౌదీ అరేబియా రియాల్స్- 20, థాయిలాండ్ భట్స్ -20, మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి బీసీలే వెన్నుదన్ను

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీకి ఆది నుండి బీసీలే వెన్నుదన్నుగా నిలిచారని అందువల్ల టీడీపీ కూటమి ప్రభుత్వంకు మద్దతు ఇచ్చిన




పేరాబత్తుల రాజశేఖరంను ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజవర్గం నుంచి శాసనమండలికి పంపాలని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కాకినాడలోని కాస్మోపాలిటన్ క్లబ్లో కాకినాడ జిల్లా బీసీల ఆత్మీయ సమావేశం బీసీ నాయకుడు పప్పు దుర్గా రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జ్యోతుల నవీన్ కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)లు ప్రసంగించారు. టీడీపీకి బీసీల మద్దతు ఎప్పుడూ ఉంటుందని అదే విధానాన్ని కొనసాగించాలని వారు కోరారు. టీడీపీని ఆదరించిన నాటినుండి బీసీలకు సముచిత స్థానం కల్పించిందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కలిసి భావితరాలకు సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. రాజశేఖరంకు మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ, బీసీ నాయకులు సుందరపల్లి గోపాలకృష్ణ, గదుల సాయిబాబా, ఎండి జవహర్ ఆలీ, నామాల సత్యనారాయణ, కదలి సత్యమూర్తి, ఏవిడి మెంటారావు, వెల్ల పాపారావు, గణేష్, సురేష్, పొన్నగంటి సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## శివ మాలదారులకు అన్నదానం చేసిన

# లాయర్ భాస్కర్ రెడ్డి, ఏ.జీ.పీ







**సోమందేపల్లి ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** మండల కేంద్రంలో శివ మాలదారులకు అన్నదానం చేసిన లాయర్ భాస్కర్ రెడ్డి ( ఏ జి పి ) ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శివ మాలదారుల స్వాములకు అన్నదానం ఆయన చేతుల మీదుగా శివ మాల ధరించిన స్వాములకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానల కన్న అన్నదానం గొప్పది ఆ ఆ పరమశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, పోలేపల్లి హనుమంతు, వెంకటరెడ్డి, మాల ధరించిన శివ స్వాములు, పాత్రికేయులు జాకీర్ హుస్సేన్, నవీన్ కుమార్, సంగప్ప గారి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జీకే ప్రకాష్, మంగలి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ డిమాండు

**హొళగుంద ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** పశ్చిమ ప్రాంతంలోని ఆదోని కౌతాళం పెద్దకడబూరు కోసిగి ఎమ్మిగనూరు గోనెగండ్ల నందవరం హొలగుంద హాలహర్వి




ఆలూరు చిప్పగిరి తదితర ప్రాంతాలలో ఈ సంవత్సరం మిరప పంట అధికంగా రైతులు సాగు చేశారు. మిరప పంటను సాగు చేసిన రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర అందించక రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితుల్లో ఎదుర్కొన్నాయని మండల రైతు సంఘం నాయకులు వెంకటేశులు ప్రభుత్వం వెంటనే మిర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక తాసిల్దారు కార్యాలయం వద్ద ధర్నాను చేపట్టి రెవెన్యూ అధికారి ముకుందరావుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ మిర్చి రైతుకు 50వేల కనీస మద్దతు ధర కల్పిస్తూ గుంటూరు మిరపకు 25వేల రూపాయలు తక్కువ కాకుండా ధరను కేటాయించాలని అలాగే మిరప రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను రద్దు పరచాలని నష్టపోయిన మిరప రైతులకు ప్రభుత్వం నష్టపరిహారంగా ఎకరాకు లక్ష రూపాయలు చెల్లించాలని అలాగే రైతులకు కనీస మద్దతు ధర తో పాటు వారిని తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అత్యధిక మెజార్టీతో....

# గెలిపించాలి-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**కృష్ణా బ్యూరో /గుడివాడ ఫిబ్రవరి 17సూర్య న్యూస్ :** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని మాంటిసోరి, టౌన్ హై స్కూల్ తదితర విద్యాసంస్థలకు వెళ్లిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రథమ ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు వేసి గెలిపించాలంటూ ఉపాధ్యాయులను విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా పట్టభద్రులకు ఆలపాటి రాజా గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ... ప్రచార కరపత్రాలను అందచేశారు. ఆలపాటి రాజా లాంటి మంచి వ్యక్తి శాసన



మండలిలోకి అడుగుపెడితే... పెద్దల సభకు మరింత గౌరవం పెరుగుతుందన్నారు. ప్రధానంగా గుడివాడ అభివృద్ధికి ఆయన సహకారం ఉంటుందన్నారు. ప్రజల మంచి కోసం పట్టభద్రులందరూ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు నూకాలమ్మ, టీడీపీ నాయకులు అడుసుమిల్లిశ్రీధర్ ,మాంటిసోరి స్కూల్ ప్రిన్సిపల్ పద్మావతి , టౌన్ హై స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కళ్యాణోత్సవం

**పామిడి ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం నందు సోమవారం పార్వతీ పరమేశ్వర కళ్యాణోత్సవం ఆలయ అధికారి





కృష్ణయ్య భక్తదుల ఆధ్వర్యంలో కన్నులు పండుగ నిర్వహించారు అనంతరం భక్తాదులు ప్రధాన అర్చకులు మాట్లాడుతూ పామిడి పట్టణంలోని గాక రాష్ట్రాల నుండి కల్యాణోత్సవానికి భక్తాదులు భారీ ఎత్తున తరలివస్తుండటం వస్తుంది ఎందుకంటే ఇక్కడ ఉన్నటువంటి దేవాలయం శ్రీకృష్ణదేవరాయలను కాలం నుండి ఇప్పటివరకు చూపిన భోగేశ్వర స్వామి అంటే ఒక ప్రత్యేకత ఉన్నది మాఘ మాసంలో ఇక్కడ చేసినటువంటి పూజా విధానం ఎక్కడ కూడా ఎవరూ చేయలేని విధంగా ప్రధాన అర్చకులు చేయడం గమనారహం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా భక్తాదులందరికి అన్నదాన కార్యక్రమం కూడా శివమాల ధరించిన స్వాముల దాతలు ఆధ్వర్యంలో నిర్వహించాలని పట్టాలు తెలియజేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు వందలాది మంది భక్తులు బారులు తీరానని ప్రధాన అర్చకులు భక్తాలు తెలియజేశారు.

## అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

# సిఐటియు ఆధ్వర్యంలో ఆర్డిఓ వినతి పత్రం

**ధర్మవరం ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్మవరం ఐసిడిఎస్ ఆఫీసు వద్ద ధర్నా






నిర్వహించారు. ఈ సందర్భం గా సిఐటియు నాయకులు సిఐటియు మండల కో కన్వీనర్ అయూబ్ ఖాన్. సిఐటియు సీనియర్ నాయకులు. బాషా. హైదర్ వలీ. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్ట్ అధ్యక్షు రాలు. సరస్వతి గారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ అనేక రకాల హామీలు ఇచ్చి వాటిని కనీసం అమలు చేసే పరిస్థితుల్లో లేనందున ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు పరిష్కారానికై ఆందోళన నిర్వహించడం జరిగినదని, ముఖ్యంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమానం ఇవ్వాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని, కార్మికులు చనిపోయిన తర్వాత మట్టి ఖర్చులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, రిటైర్డ్ అయిన తర్వాత పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా పేరుకు మాత్రం ప్రభుత్వ ఉద్యోగులుగా చెప్పుతూ వేతనం మాత్రం కనీస వేతనం అమలు చేయకపోగా గ్యాస్ సబ్సిడీలు గాని పిల్లలకు స్కాలర్షిప్లు గాని ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కాకుండా కార్మికుల అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అదేవిధంగా మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా చేయాలని ,అవకాశం ఉన్న ఆయాలకు వర్కర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని, పట్టణాలలో బాడుగకు ఉన్న అంగన్వాడి సెంటర్లకు బాడుగులు పెంచాలని ఇటువంటి ప్రధానమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు పోతక్క.దీనా, విజయలక్ష్మి మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

- కాగిత కృష్ణ ప్రసాద్

**కృష్ణా బ్యూరో /గూడూరు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే అనేక అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని ఎమ్మెల్యే కాగిత.కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెడన మండల పరిధిలోని కాకర్లమూడి గ్రామంలో ఎమ్మెల్యే కాగిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి





అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఆలపాటి కి పట్టభద్రుల నుండి విశేష స్పందన లభిస్తుందని ఆలపాటి విజయం తథ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శలపాటి, వీర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శీరం,ప్రసాద్, కామేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వైద్య విద్యార్థి పేదలకు సేవ చేసే గుణమును

# అలవర్చుకోవాలి

: రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు

**ధర్మవరం ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** పట్టణం లో ప్రతి వైద్య విద్యార్థి పేదలకు సేవ చేసే గుణమును అలవర్చుకోవాలని రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు తెలిపారు. ఈ





సందర్భంగా వారు కర్నూలు లోని వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ పూర్వ విద్యార్థుల సదస్సుకు మాజీ హోం శాఖ మంత్రి మైసూరా రెడ్డి హాజరు కావడం జరిగింది. అనంతరం అక్కడ హాజరైన 700 మంది పూర్వ విద్యార్థులతో కంటి సమస్యలు వాటి నివారణ అంశంతో పలు విషయాలను తెలియజేశారు. తదుపరి వారు మాట్లాడుతూ కంప్యూటర్ వినియోగంలో నేడు యువతి యువకులు ఎక్కువ సమయానికి కేటాయిస్తున్నారని, దీనివల్ల కంటికి విరామం లేకపోవడంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. కంటికి పని చెప్పినప్పుడు విరామం అప్పుడప్పుడు ఇవ్వాలని తెలిపారు. కంటి సమస్యలను నివారించుటలో పలు జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని, లేనియెడల కన్ను పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉంటుందని తెలియజేశారు. కంటికి తప్పనిసరిగా విరామం ఇవ్వాలని, శ్రమతో కూడిన కంటితో చేయబోయే పనులలో కన్ను తడారిపోయి, సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. కృత్రిమంగా తయారు చేసే డ్రాప్స్ ను అప్పుడప్పుడు వాడాలని, కంటి పట్ల నిర్లక్ష్యం ఉండకుండా ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు అందించుకోవాలని తెలిపారు. అనంతరం డాక్టర్ నరసింహులు పూర్వ విద్యార్థులు మెమొంటో ఇస్తూ ఘనంగా సత్కరించారు.

## ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవంలో...

# కూటమి నాయకులను విస్మరిస్తున్న అధికారులు

**హొళగుంద ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో పనిచేస్తున్న అధికారులతో పాటు మండల కేంద్రంలోని స్థానిక అధికారులు కూడా ప్రభుత్వ పథకాలను ప్రారంభిస్తున్న వేళ మరియు వాటిని అమలుపరచటంలోనూ కూటమి నాయకులను విస్మరిస్తున్నారని తెదేపా సీనియర్ నాయకులు ఎస్ పంపాపతి,దిడ్డి వెంకటేష్, ఎర్రి స్వామి, డీలర్ అంజి, జాకీర్ ,మోయిన్,బిజెపి నాయకులు జక్కనాచారి, ప్రసాద్, తదితర కూటమి నాయకులు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఎంపీడీవో విజయాలలితకు అధికారుల తీరుపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ నేపథ్యంలో బిజెపి సీనియర్ నాయకులు జక్కనాచారి, ప్రసాద్, తెదేపా నాయకులు పంపపతి, డీలర్ అంజి, ఎర్రి స్వామి, తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ మరుస్తూ కూటమి నాయకులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల అమలు మరియు వాటి ప్రారంభోత్సవాలకు పిలవకుండా వారిని కించపరుస్తున్నారని అన్నారు. ముఖ్యంగా గతవారం నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ పథకమైన స్వచ్ఛతాహి దివస్,స్వచ్ఛ ఆంధ్ర పథకాలను ప్రారంభించే





సమయంలో అసలు ఏ ఒక్క కూటమి నాయకులకు పిలవకుండా పథకాలను అమలు పరచటం ఏంటని ప్రశ్నించారు. అలాగే ప్రభుత్వ పథకాల అమలు వాటి పనితీరుపై సచివాలయ సిబ్బందిని ఏదైనా కోరిన వారు తమకు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని దీనిపై తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రతి పనిలోనూ కూటమి నాయకుల ప్రోత్సాహం అవసరమనే తెలిపిన అధికారులు మాత్రం ప్రోటోకాల్ పేరుతో తమను విస్మరించటం చూస్తే ప్రభుత్వ అధికారులు కూడా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటి నుండే నా అధికారులు తమ తీరును మార్చుకోవాలని ప్రోటోకాల్ పేరుతో కూటమి నాయకులను విస్మరిస్తే, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తిప్పన్న,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్సిపి వీరాభిమాని పరశురాం వేడుకకు హాజరైన

# గరుడ సినీనటుడు రామరాజు

**హర్షం వ్యక్తం చేసిన పరశురాం**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 17 సూర్యా న్యూస్:** రైల్వే కోడూరు ఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లి ఎస్సీ కాలనీ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి వీరాభిమాని పరశురాం



పుట్టినరోజు వేడుక సందర్భంగా గరుడ కే జి ఎఫ్ సినీ నటుడు రామరాజు హాజరై కేక్ కట్ చేసి పరశురాముకి తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ ఎంతో అభిమానంతో అన్న నా ఈరోజు నా పుట్టినరోజు అని నన్ను అభిమానించే నా తమ్ముడు పరశురాం పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని వెండి ధర పై తనను ఆదరించే ప్రతి అభిమాని చూపే అభిమానానికి ఎప్పుడు దాసుడుగా ఉంటానని సినీ నటుడు రామరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మత్తయి వైసిపి మహిళా నాయకురాలు నారాయణమ్మ పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆత్రేయపురం పూతరేకులు తయారీ కేంద్రాలపై

# ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు





**ఆత్రేయపురం ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం పూతరేకుల తయారీ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 160 కేజీల నకిలీ నెయ్యిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పూతరేకులు తయారీలో కొద్దికాలంగా నకిలీ నెయ్యి ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు రావడంతో అధికారులు దాడులు నిర్వహించారు. కొన్ని షాపుల్లో దాడులు జరుగుతున్న విషయం తెలుసుకొని మరికొన్ని షాపుల యజమానులు తమ షాపులను మూసివేశారు.

### కొవ్వూరు ధర్నా చేసిన...

# అంగన్వాడి కార్యకర్తలు

**కొవ్వూరు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** అంగన్వాడీలు చేసిన సుదీర్ఘ పోరాటానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం సుందర్ బాబు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సోమవారం కొవ్వూరు మండలంలో ఉన్న కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు సిహెచ్ . పుష్ప అధ్యక్షతన వహించారు ఈ సందర్భంగా సుందరబాబు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం చేస్తే జులై నెలలో వేతనాలు పెంచుతామన్న హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల అంగన్వాడీలు మరియు హెల్పర్స్ ఈ ధర్నాలో పాల్గొన్నారు.

### కిడ్నీ వ్యాధిగ్రస్తుని పరామర్శించిన నియోజకవర్గ

# వైయస్సార్సీపి ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్




**సి బెళగల్ ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** మండల పరిధిలోని బురాన్ దొడ్డి గ్రామానికి చెందిన శ్రీరాములు కిడ్నీ వ్యాధికి గురై కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్న సమాచారం రావడంతో కోడుమూరు నియోజకవర్గం వైయస్సార్సీపి ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ శ్రీరాములును కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పరామర్శించారు. అక్కడున్న డాక్టర్లకు నాణ్యమైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ శ్రీరాములను జాగ్రత్తగా చూసుకోవాలని, మీకు తోడుగా ఉంటామని వారికి సూచించారు.

### రాజ్యలక్ష్మి బోటిక్ లేడీస్ టైలరింగ్‌ను...

# ప్రారంభించిన ఏలూరు ఎంపీ

**భీమడోలు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** భీమడోలు మండలం గుండుగోల ను వినాయక సెంటర్లో రాజ్యలక్ష్మి బోటిక్ లేడీస్ టైలరింగ్ షాపును ఎంపీ పుట్టా మహేష్ కుమార్



యాదవ్ , ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు,మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఎంతో అభ్యున్నతిని సాధిస్తున్నారని వీరికి చేదోడు వాదోడుగా తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడూ అనగా నిలుస్తుంది అన్నారు. మహిళలు వారి అభ్యున్నతికి ఏ కార్యక్రమం చేపట్టిన పార్టీ అండదండలు ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటాయన్నారు. స్థానిక శాసనసభ్యుడు పెనుమత్స ధర్మరాజు మాట్లాడుతూ పల్లెల్లో గ్రామీణుల అభ్యున్నతికి కావలసిన అన్ని అవసరాలను ఉమ్మడి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంటుందని, ప్రపంచవ్యాప్తంగా మహిళల అభ్యున్నతికి తాము ఎప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు ప్రస్తుత తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ పల్లెల్లో సైతం మహిళలు చేస్తున్న చైతన్యానికి తాము మంత్రముగ్ధులమయ్యామని ఇలాంటి స్త్రీలు ఎన్నటికీ అమలు కాదని సభలని నిరూపిస్తూ మెరుగైన సేవలు అందిస్తున్న స్త్రీ మూర్తులకు వెన్నుదండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గుండుగొలను తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండబాబు కొయ్యల మూడి నాని, ఆగడాలలంక, గుండుగోలను ప్రజలు ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో తీర్పుపై హర్షం

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 17సూర్య న్యూస్ :** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో దోషులను శిక్షిస్తూ ఇచ్చిన తీర్పుపై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్ ) రాష్ట్ర అధ్యక్షులు మరియు జాతీయ కార్యదర్శి డాక్టర్ పిట్టా వరప్రసాద్, ప్రముఖ న్యాయవాది అయినా పర్పు సూర్యనారాయణ, కెవిపిఎస్ మండల నాయకులు విప్పర్తి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మధ్యాహ్నం తాళ్లరేవు మండలం తోటపేటలో బాధితురాలు సాధనాల మంగాదేవితో కలిసి పత్రికా ప్రతినిధి సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పిట్టా వర ప్రసాద్ మాట్లాడుతూ సాధనాల మంగాదేవి ఎస్సీ సామాజి వర్గానికి చెందిందని ఆమె ఇంటర్ చదువుకొని తోటపేటలో అంగన్వాడి సెంటర్లో అసిస్టెంట్ గా 16 సంవత్సరాల పని చేసిందన్నారు. ఆమెకు అధికారులు పదోన్నతి కల్పించి పోలేకుర్రు అంగన్వాడి టు సెంటర్లకు టీచరుగా నియమించారన్నారు. నియామ కొత్త రోల్ తో గ్రామ సర్పంచ్ మొండి హరి చిన్నా రావును కలిసిందన్నారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ దళిత సామాజిక వర్గానికి చెందిన నీవు మా పిల్లలకు టీచరుగా పనికిరాని అంగన్వాడి సెంటర్ కు తాళాలు వేయించడం జరిగింది అన్నారు. పై అధికారులకు ఫిర్యాదుతో అంగన్వాడి సెంటర్ తలుపులు తెరిపించిన యాదవ రజక సామాజిక వర్గానికి చెందినవారు వారి పిల్లల్ని సెంటర్ కి పంపించడం



మానేశారు అన్నారు. అయినప్పటికీ ఇంటింటికి పోషక ఆహారాన్ని ఆమె అందించడానికి వెళ్లిందని వాటిని వారు తిరస్కరించారు అన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా డి 28- 6 -2018 కోరంగి పోలీసులు 197 ఆఫ్ 2018 గా కేసు నమోదు చేసి సెక్షన్ 341, ఎస్సీ ఎస్టీ సెక్షన్ 3(1)(ఆర్ )(ఎస్ ),3(1)(జెడ్ )(డి )(ఇ) వేయడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసిన మంగాదేవిని ఆ సెంటర్లో కొనసాగించడానికి వారు నిరాకరించడంతో ఆమెను అధికారులు డిప్యూటేషన్ పై వేరేచోటకు బదిలీ చేశారన్నారు.అనేక వత్తిళ్లు వచ్చినా పిర్యాది గానీ సాక్షులుగాని లొంగకుండా నిలబడడం పట్లా ఆయన హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘ వాదోప వాదనలు తర్వాత ది 11-02-2025 న ఎస్సీ ఎస్టీ కోర్టు రాజమండ్రి న్యాయమూర్తి ముద్దాయిలకు 341ఐపీసీ ప్రకారం 500 రూపాయలు జరిమానా ఒక నెల రోజులు సాధారణ శిక్ష విధించారు. ఎస్సీ ఎస్టీ సెక్షన్ ప్రకారం ఆరు నెలల జైలు శిక్ష వెయ్యి రూపాయలు జరిమానా విధించారన్నారు. దీనివల్ల దళితులపై దాడి చేసిన వారికి అంటరానితనం పాటించే వారికి కనువిప్పు కలుగుతుంది అన్నారు.ప్రముఖ న్యాయవాది అయినాపురం సూర్యనారాయణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కోర్టులు ప్రత్యేకంగా వాటి కోసమే ఉండాలి తప్ప ఐపిసి కేసులు కూడా వాదించడం వల్ల ఎస్సీ ఎస్టీ కేసుల్లో న్యాయానికి చాలా కాలం పడుతుందని ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్ట్స్ ఏర్పాటుచేసి సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ద్వారా త్వరితగతిని కేసులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ సాధనాల మంగాదేవిని పోలేకుర్రు 2వ అంగన్వాడి సెంటర్లో టీచర్ గా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

### శివ మాలదారులకు అన్నదానం చేసిన

# జడ్పిటిసి డి.సి అశోక్ దంపతులు

**మాస్టర్ వీవర్ డి.సి మారుతి దంపతులు**






**సోమందేపల్లి ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో శివ మాలదారులకు అన్నదానం చేసిన మాస్టర్ వీవర్ మాజీ ఎంపీపీ డి.సి వెంకటేశులు, వరలక్ష్మి,కుమారులు సోమందేపల్లి జడ్పిటిసి డి.సి అశోక్ దంపతులు, మాస్టర్ వీవర్ డి.సి మారుతి దంపతులు, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శివ మాలదారుల స్వాములకు అన్నదానం వారి చేతుల మీదుగా శివ మాల ధరించిన శివ స్వాములకు అన్న ప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానల కన్న అన్నదానం గొప్పది ఆ ఆ పరమశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గురుస్వాములు, పోలేపల్లి హనుమంతు, వెంకటరెడ్డి, మాల ధరించిన శివ స్వాములు, వారి గుమస్తా అంజి యాదవ్,పాత్రికేయులు మనం బాబా ఫక్రుద్దీన్, జాకీర్ హుస్సేన్, నవీన్ కుమార్, సంగప్ప గారి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జీకే ప్రకాష్, మంగలి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

### నాగుల కట్ట వీధి శివాలయం దగ్గర

# డ్రైనేజీ కాలువలు నిర్మించండి

**యాడికి ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** మండలం కేంద్రంలోని నాగుల కట్ట వీధి శివాలయం దగ్గర ఉన్న కాలనీవాసులు తమ ప్రాంతంలోని డ్రైనేజీ క్లీన్ చేయాలని





సోమవారం ఎమ్మార్వో ప్రతాప్ రెడ్డి మరియు ఎంపీడీవో వీర్రాజు కు అర్జీ ఇవ్వడం జరిగింది. కాలనీ యందు శివాలయం దగ్గర డ్రైనేజీ కాలువలు కోసము గుంతలు తీసినారు. కానీ వాటి పనులు నిలిచిపోగా వాటియందు మురుగు నీరు అంతా స్టోరేజీ అవుతూ దుర్వాసన ఎక్కువ అవుతున్నదని, వాటి వలన శివాలయమునకు వచ్చు భక్తులు, పరిసర ప్రాంత ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.కావున మాపై దయవుంచి మురుగు కాలువ పనులు పూర్తి చేసి కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు అందరము కలిసి విజ్ఞప్తి చేస్తున్నామని అర్జీలో రాస్కొచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పీపుల్ హ్యూమన్ రైట్స్ కమిటీ డిస్టిక్ సెక్రటరీ జి. నారాయణ స్వామి,చంద్రమౌళి,నాగరాజు, రామాంజనేయులు,నాగేష్ దేవేంద్ర,వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం

**: రజిని ట్రస్టు & రక్త బంధం**



**ధర్మవరం ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణంలో రజిని ట్రస్టు .రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో హర్షిత్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సురేష్.సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రికులకు అన్నదానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు హర్షిత్ కుటుంబ సభ్యులు సురేష్ మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ .వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు నాగరాజు మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు 9391553146.9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, సురేష్, జయ ప్రకాష్, నాగరాజు, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణాజిల్లా శిష్టకరణం సంక్షేమ సంఘం...

# అధ్యక్షునిగా - వీణం శ్రీనివాస్



**కృష్ణా బ్యూరో /పెడన ఫిబ్రవరి 17సూర్య న్యూస్** శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షునిగా వీణం శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కృష్ణాజిల్లా నూతన పాలకవర్గం ఎన్నిక ఆదివారం మచిలీపట్నంలోని ఈశ్వర రెసిడెన్సి లో జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు,ప్రముఖ బీజేపీ నాయకులు మరియు ఎన్టీఆర్ జిల్లా శిష్టకరణం జిల్లా అధ్యక్షులు బలివాడ శివకుమార్ (బి యస్ కె) పట్నాయక్ పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రతెలుగుదేశం పార్టీ శిష్టకరణం సాధికార సమితి కన్వీనర్ అక్కుమహాంతి రాజా అధ్యక్షత వహించారు.ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు కీ ..శే గుమ్మా ఉమా శంకర్ పట్నాయక్ కి నివాళులు అర్పించారు.కృష్ణాజిల్లా నూతన కమిటీ పాలక వర్గానికి ,ప్రధాన కార్యదర్శిగా బండారులంక నాంచారయ్య తుమ్మలపాలెం, కోశాధికారిగా వేణుం స్వామి పొట్లపాలెం సలహాదారులు, గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో పట్టిసపు పవన్ కళ్యాణ్ ,రౌతుల పైడిరాజు , ఈశ్వర్ , మరియు వివిధ ప్రాంతాల కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

### కోన ఉప్పలపాడులో విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలపంపిణీ

**యాడికి ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** మండల పరిధి లోని కోన ఉప్పలపాడులో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో..తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదన రాజు జాతీయ అంధత్వ నివారణ



కార్యక్రమంలో భాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులలో 11 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు అందచేశారు.కార్య క్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే . సీ.పెద్దన్న, తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

**గ్రాడ్యుటి అమలు చేయాలి...మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తించాలి**

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** అంగన్వాడి వర్కర్ల రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి ఎం రమణమ్మ, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు నీరజ, జ్యోతి, రాజేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కారంలో చొరవ చూపించాలని తక్షణమే గ్రాడ్యుటి అమలు చేయాలని పెరిగిన ధరలు కనుగొనంగా వేతనాలు పెంచాలని కోరారు. ఏళ్ల తరబడి మినీ సెంటర్లలో మెయిన్ సెంటర్లుగా చేయాలని పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు చేస్తున్నామని చెప్తున్నా గాని ఆచరణలో మెయిన్ సెంటర్లుగా చేయట్లేదని అన్నారు. తక్షణమే మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా చేయాలని రకరకాల యాప్ ల పేరుతో వర్కర్ల పై పని భారం విపరీతంగా పెంపుదల చేశారని పని భారాన్ని తగ్గించి యాప్ లన్ని ఒకే యాప్ గా తీసుకురావాలన్నారు. మెనూ చార్జీలను పెంపుదల చేసి ఇవ్వాలన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న




అంగనవాడి పోరాటం చూసి రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గత ప్రభుత్వం హయాంలో రాసుకున్న మినిట్స్ లో అంగీకరించిన అంశాలను అమలు చేయాలని అన్నారు. అంగనవాడి వర్కర్ల సమస్యల పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడానికి సిద్ధపడుతున్నామని అన్నారు. ధర్నా అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఏ జ్యోతి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమ, విజయ, మున్ని, సరోజ, ఏ కనకదుర్గ, డి మేరీ రత్నం, జి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

### నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన
# ఎమ్మెల్యే బి.విరుపాక్షి, నాయకులు



**హొళగుంద ఫిబ్రవరి 17సూర్య న్యూస్:** మండలంలోని నెరణికి గ్రామంలో సోమవారం వైకాపా నాయకుడు కురువ సోమప్ప నూతన గృహప్రవేశానికి ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి, మరియు వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే.గిరి తదితరులు పాల్గొన్నారు. ఆయనకు గ్రామ నాయకులు మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కురువ సోమప్ప నూతన గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే విరుపాక్షి ప్రత్యేక పూజలను నిర్వహించి, రిబ్బన్ కట్ చేస్తూ గృహప్రవేశం కావించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు దర్గప్ప,నెరణికి గర్జప్ప గిరి రాజు మహేష్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరమును జయప్రదం చేయండి

**: ఆర్గనైజర్స్ బోనాల శివయ్య**

**ధర్మవరం ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** పట్టణంలోని పెనుజూరు కాలనీ నూతన ప్రభుత్వ హాస్పిటల్ పక్కనగల మెహర్ బాబా సెంటర్ యందు ఈనెల 25వ తేదీ రక్త దాన





శిబిరమును ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్గనైజర్లు బోనాల శివయ్య తెలి పారు. అనంతరం వారు మాట్లా డుతూ ఈ శిబిరం డాక్టర్ మారు జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. కీర్తిశేషులు డాక్టర్ మారు 6 దశాబ్దాల సేవ చరిత్రలో వేలమంది పోలియో బాధితులకు ఉచిత శాస్త్ర చికిత్సలను అందించడం జరిగిందని, మహిళల అభ్యున్నతిని కోరుకుంటూ నోరు మంది నిరుపేద బాలికలకు నర్సు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ మారు సేవలు ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా విస్తృతంగా గిరిజన ప్రాంతాలలో మూఢనమ్మకాల నిర్మూలనకు కూడా కృషి చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ మారు తండ్రి ఘోర సాంస్కృతిక వారసురాలిగా తన సేవా కార్యక్రమాలలో గొప్ప విజయమును సాధించడం జరిగిందని తెలిపారు. అందుకే వీరి సేవలను ధర్మవరం స్వచ్ఛంద సంస్థలు కొనియాడుతూ రెడ్ క్రాస్, ఎన్జీవోల సహాయముతో ఈ రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరా నిర్వాహకులుగా 11 స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. కావున రక్తదానం చేయువారు అధిక సంఖ్యలో పాల్గొని, శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

# సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్**

**కర్నూలు ఫిబ్రవరి 17సూర్య న్యూస్ :** సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు





టి.జి. భరత్ తెలిపారు.సోమవారం స్థానిక బుధవారపేట, ఇందిరా గాంధీ నగర్ లో కోకో కోలా బెవరేజస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పునరుద్ధరించిన అంగన్వాడి కేంద్రాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కో కో కోలా బెవరేజస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో జిల్లలోపలు రకాల అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని తెలిపారు ..పలు మల్టీ నేషనల్ కంపెనీలతో సమావేశమై సందర్భాలలో కర్నూలు జిల్లాలో కూడా సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరామన్నారు..అందులో భాగంగానే కో కో కోలా బెవరేజస్ కంపెనీ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో పలు రకాల అభివృద్ధి పనులు చేశారన్నారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అదనంగా 2 మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు, అంగన్వాడి కేంద్రాల అప్గ్రేడేషన్ పనులు చేయడం జరిగిందని మంత్రి కో కో కోలా కంపెనీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు... రాయలసీమ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ ఎక్కువ శాతం పరిశ్రమలు వచ్చేందుకు ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.. ఇప్పటికే 8 నెలల్లో దాదాపు 6 లక్షల కోట్ల పైన పెట్టుబడులకు కమిట్మెంట్ అవ్వడం జరిగిందన్నారు.. దాదాపు 5 సంవత్సరాల్లో చేయాల్సిన పనులు కేవలం 8 నెలల్లోనే చేశామని, దీనికి ముఖ్య కారణం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు గారు అన్నారు...సూపర్ 6 లో ఇచ్చిన హామీలన్నటిని అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గారు చర్యలు తీసుకుంటున్నారన్నారు.. రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ కో కో కోలా బెవరేజస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సదరం క్యాంప్, ఓపి విభాగం వద్ద 2 మినరల్ వాటర్ ప్లాంట్లు, 2 చెత్త సేకరణ ఎలెక్ట్రిక్ వాహనాలను, అంగన్వాడి భవనాల పునరుద్ధరణ వంటి పలు రకాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు... జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మంత్రి కృషి చేస్తున్నారని, రానున్న రోజుల్లో జిల్లాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు.తొలుత మంత్రి, కలెక్టర్ బుధవారపేట లోని పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించి కాసేపు చిన్నారులతో ముచ్చటించారు.అనంతరం కో కో కోలా కంపెనీ ఆధ్వర్యంలో సేల్స్ అండ్ మార్కెటింగ్, డిజిటల్ లిటరసీ అంశాల్లో శిక్షణ ఇచ్చినవిద్యార్థులకు, మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు.కార్యక్రమంలో కర్నూల్ ఆర్టీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కోకో కోలా కంపెనీ మేనేజర్ ముకుంద్ త్రివేది, తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని ఒకరు మృతి ఒకరికి తీవ్రగాయాలు

**పినపాక ఫిబ్రవరి 17సూర్య న్యూస్** మండలం లో దుగినేపల్లి ప్రధాన రహదారిపై బైక్ పై వస్తన్న ఇద్దరిపై వేగంగా వస్తున్న ఇసుక లారీ ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే




మృతిచిందగా మరొకరికి తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి మాటూరి హనుమంతరావు మంగపేట మండలం మల్లూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా తీవ్ర గాయాల పాలైన మరొక వ్యక్తి మునిగల నాగేశ్వరరావు, చర్ల మండలం గిసరెల్లి గ్రామానికి చెందిన వ్యక్తి గా గుర్తించడం జరిగింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సింది.

# కాళ్ళు పట్టుకుంటాను కలెక్టర్ సారూ కరుణించండి

**ఎన్ని సార్లు తహాశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా న్యాయం జరగని వైనం...న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యం అంటన్న బాధితుడు**

**ఉదయగిరి ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** వింజమూరు మండలం శంకవరం గ్రామం ఎస్సీ కాలనీ లో నివసిస్తున్నటువంటి మాతంగి చిన్న నరసయ్య (వికలాంగుడు) తన ఇంటి ముందు ఉన్న కాలినడక దారిని అదే గ్రామానికి చెందిన బక్కా సంపూర్ణ అనే మహిళ ఆక్రమించి ఇనుప కంచె వేసిన దౌర్జన్యాలకు పాల్పడుతూ, బెదిరింపులకు గురి చేస్తున్న క్రమంలో స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్ళి ఎన్నో మార్లు ఎమ్మార్వో గారికి జరిగిన విషయాన్ని గురించి వివరించడం జరిగింది. కానీ ఎటువంటి స్పందన లేదు. వివరాల్లోకి వెళితే గత 70 సంవత్సరాలుగా శంకవరం గ్రామం ఎస్సీ కాలనీ నందు111/1సిలో ఇల్లు నిర్మించుకొని మాతంగి చిన్న నరసయ్య అనే వ్యక్తి నివసిస్తున్నాడు . అయితే ఆయన ఇంటి ముందు ఉన్న సర్వే నెం.112 నందు గల వంక్ష పోరంబోకు దారిని అదే గ్రామానికి చెందిన మహిళ ఆక్రమించి ఫెన్సింగ్ వేయడం తో సంబంధిత అధికారికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా, రేపు రా ఎల్లుండి రా, అంటూ చాలా హీనం చులకనగా చూస్తూ ప్రతిరోజు కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని బాధితుడు అన్నారు. ఈ క్రమంలో 10.02.2025వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అర్జీ అందజేసి సమస్యని వివరించిగా, అక్కడ నుంచి



తహాశీల్దార్ వారికి ఫోన్ చేయడం జరిగింది. అయినప్పటికీ ఇప్పటి వరకు స్థానిక తహాశీల్దార్ నాకేమి పట్టదు అన్నట్లు, నువ్వు ఎక్కడకి వెళ్లి చెప్పుకుంటావో చెప్పుకో , నాకేంటి అన్నట్టుగా మౌనం వహించడం వెనుక ఆంతర్యం ఏంటని బాదితుడు తన ఆవేదన వ్యక్తం చేశారు.అయితే గతంలో ఉపాధి హామీ పథకం క్రింద ఎన్.ఆర్.జి.ఎస్ వర్క్ కోడ్ నెం. 091240808009170022 ద్వారా ప్రభుత్వం వారు ఈ దారికి సంబంధించి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఇందులో భాగంగానే గతంలో సర్వేయర్ ద్వారా సర్వే చేయించగా ఇది గ్రామ వంక పోరంబోకు దారిగా నిర్ధారించి ఎంజాయ్మెంట్ స్కెచ్ ని కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే తన ఇంటి దగ్గర నుండి మాతంగి విజయలక్ష్మి ఇంటి నుండి మరియు తాడిబోయిన కొండలరాయుడు పొలం వరకు గ్రావెల్ తో చదును చేసి దారి చేయడం జరిగిందని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఫినిషింగ్ తొలగించి తగు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని తన ఆవేదన వ్యక్తం చేశారు.

### మాజీ ఎమ్మెల్యే వెంకట్రామ్ రెడ్డిని కలిసి
# వైసిపి నాయకులు

**పామిడి పిబ్రవరి 17సూర్య న్యూస్** గుంతకల్లు మాజీ శాసనసభ్యుడు వెంకటరామిరెడ్డి స్వగృహమునందు సోమవారం పామిడి పట్టణం మండలంలో ఉన్నటువంటి వైయస్సార్



కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం మాజీ శాసనసభ్యుడు వెంకటాద్రి మాట్లాడుతూ పామిడి పట్టణంలో మండలంలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్త నాకోసం పార్టీ కోసం ర్యాలీకి ఫ్రీగా వచ్చినందుకు పేరుపేరునా ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు ఎందుకంటే ప్రతిపక్షంలో ఉన్న వస్తున్నారంటే అండగా ఉండి రాబోయే రోజుల్లో న్యాయం చేయడమే గాక ఎటువంటి ఆపద వచ్చిన ఎన్ని కష్టాలు ఉన్న మీకోసం పనిచేస్తానన్నారు జిల్లా ఆర్గనైజర్స్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి కన్వీనర్లు ఈశ్వర్ రెడ్డి రామకృష్ణ నాయక్ వైసీపీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం ఎల్లప్పుడూ ఇష్టపడి పని చేయడంలో పామిడి మండలం ఏ కార్యకర్త కూడా వెనకాడకుండా గుండె ధైర్యంతో ముందుకు వెళ్లడమే గాక రాబోయే రోజుల్లో కూడా ఎవరు ఎన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం చేయడానికి ప్రతి ఒక్క గ్రామంలోని పిల్లి కుల పనిచేయడమే గాక మీ కుటుంబం కోసం ఎల్లప్పుడూ ప్రతి ఒక్క కార్యకర్త స్వచ్ఛందంగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు అందుకోసం మీరు ఒకసారి పామిడి మండలంలో కార్యకర్తల కోసం సమావేశం ఏర్పాటు చేయాలన్నారు కచ్చితంగా మీకోసం త్వరలో ప్రతి ఒక్క కార్యకర్త కలుస్తానని వెంకటరామిరెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నారాయణస్వామి, చంద్రశేఖర్ రెడ్డి,నరసింహ భాస్కర్ రెడ్డి, ,సుధాకర్, గౌస్,రజాక్,శ్రీనివాసులు, శివ యాదవ్ ,బాలకృష్ణ , సప్లయర్ సాల్,రామచంద్రారెడ్డి,శివ రాథోడ్, రమణ,సీనా, వెంకట గుప్తా, రామకృష్ణారెడ్డి, ధను ,రామచంద్ర, గొర్ల సుంకన్న,కొండూరు బబ్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ ను
# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు ఫిబ్రవరి 17సూర్య న్యూస్** నగరంలోని కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు.నేరాలు జరగకుండా





అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తగిన సూచనలు, సలహాలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. నేను సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో ప్రజలకు , విద్యార్థులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా చేయాలని ఆదేశించారు. వివిధ కేసులలో పట్టు బడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలన్నారు.యు ఐ కేసులు తగ్గించాలన్నారు.రాత్రి గస్తీ బాగా పెంచాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల పై ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేయాలన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్ ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ సిఐ మధుసూదన్ గౌడ్, ఎస్సైలు షమీర్ భాషా, చంద్రశేఖర్, గోపినాథ్ , పోలీసుసిబ్బంది ఉన్నారు.

### కార్పొరేషన్ దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు
# హాజరుకండి- ఎంపీడీవో మల్ రెడ్డి

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండల పరిధిలో కేటాయించిన బిసి ఈ డబ్ల్యూ ఎస్ కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు



ఈనెల 19వ తారీఖున ఉదయం 10:30 ఓబులవారిపల్లి మండల కార్యాలయానికి తరలిరావాలని ఎంపీడీవో మల్రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దరఖాస్తుదారులు 19వ తేదీన ఉదయం 10:30 కి ఓబులవారిపల్లి ఎంపీడీవో కార్యాలయం దగ్గరకు తమ దరఖాస్తులను అంతర్జాలంలో పొందుపరిచిన డాక్యుమెంట్లను ఒరిజినల్ సర్టిఫికెట్లను తమ వెంట తీసుకురావాలని ఈ సమావేశానికి అన్ని బ్యాంకుల ప్రతినిధుల సమక్షంలో ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని అప్లై చేసిన వారంతా హాజరు కావాలన్నారు.

### సెంట్రల్ యూనివర్సిటీని ఆకస్మిక తనిఖీ చేసిన
# ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**వైస్ ఛాన్సలర్ ఎస్.ఏ. కోరి మరియు బాధ్యతారహితంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై తగు చర్యలు తీసుకుంటాం: ఎంపీ అంబికా**

**అనంతపురం ఫిబ్రవరి 17సూర్య న్యూస్ :** జంతలూరులోని సెంట్రల్ యూనివర్సిటీ నందు గత కొన్ని రోజులుగా విద్యార్థులు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యం గురించి విద్యార్థులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో స్వయంగా వారి సమస్యలు తెలుసుకుని మీడియా ముఖంగా మాట్లాడారు. యూనివర్సిటీ లో మౌలిక సదుపాయాల కల్పనలో యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదంటూ, నిన్న జరిగిన సంఘటన మొదటి సారి కాదని, ఇదే సంఘటన డిసెంబర్ 8 న కూడా జరిగిందని,ఈ విషయం మీద అప్పుడు ఆంధ్రప్రదేశ్








గవర్నర్ గారికి మరియు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారికి లేఖ రాశానని తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా ఈ సమస్యను మరొకసారి సంబంధిత కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి వైస్ ఛాన్సలర్ ఎస్.ఏ.కోరి నిర్లక్ష్యం మీద, గతంలో జరిగిన సంఘటన పట్ల బాధ్యతారహితంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.అలానే విద్యార్థుల భద్రతా దృష్ట్యా సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి భద్రత విషయంలో తగిన సూచనలు చేయడం జరిగింది. 24 గంటలు సీసీటీవీ ద్వారా నిఘా ఉంచాలని, అలాగే విద్యార్థులకు భోజన విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేని పక్షంలో కాంట్రాక్టర్ ను మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. యూనివర్సిటీలో నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించడం జరిగింది.

# మచ్చా రామలింగారెడ్డిపై కేసు కొట్టివేత

**జిల్లా మొబైల్ కోర్టు జడ్జి సుజిన్ కుమార్ తీర్పు.. మచ్చా రామలింగారెడ్డి తరపున వాదించిన సీనియర్ న్యాయవాది అబ్దుల్ రెహమాన్**

**అనంతపురం ఫిబ్రవరి 17సూర్య న్యూస్** నగరంలోని ఆర్డిటి స్టేడియం నందు 2011లో జరిగిన సినీతారల క్రికెట్ మ్యాచ్ సందర్భంగా రాష్ట్ర ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షుడు మచ్చా రామలింగారెడ్డి పై పోలీసులు నాన్ బెయిల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు విధులకు ఆటంకం కలిగించాలని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణ అనంతపురం జిల్లా మొబైల్ కోర్టు లో సాగింది. గత కొన్ని రోజులుగా వాదనలు జరిగాయి. మచ్చా రామలింగారెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది అబ్దుల్ రహమాన్ వాదించారు అనంతపురం ఏఆర్ఏఎస్పి మురళీధర్ మచ్చా రామలింగారెడ్డి పై ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి రాప్తాడు






పోలీసులు కేసును నమోదు చేశారు 2011లో జరిగిన ఈ సంఘటన పోలీసు పెట్టిన కేసు అక్రమంగా పెట్టారని ఈ కేసులో మచ్చా రామలింగారెడ్డికి ఎటువంటి సంబంధం లేదని నిర్దోషిగా తీర్పునిస్తూ అనంతపురం జిల్లా మొబైల్ కోర్టు జడ్జి సుజిన్ కుమార్ సోమవారం తీర్పునిచ్చారు 2011లో జరిగిన సినీ తారల క్రికెట్ మ్యాచ్ లో మచ్చా రామలింగారెడ్డి పై కట్టిన కేసును కొట్టివేస్తూ ఈరోజు 2025లో 14 సంవత్సరాల తర్వాత తీర్పు వచ్చింది జిల్లా మొబైల్ కోర్టు జడ్జి సుజిన్ కుమార్ వద్ద ఏఎస్పి మురళీధర్ ఇతర పోలీసు అధికారులు మచ్చా రామలింగారెడ్డికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పారు. విచారణ అనంతరం నేరా రోపణ రుజువు కాక పోవడం తో ఈ కేసుని కొట్టివేస్తూ న్యాయ మూర్తి తీర్పును వెలువరించారు.

సూర్య
మంగళవారం 18 ఫిబ్రవరి, 2025

### జర్నలిస్టుపై దాడి చేసిన టిడిపి నాయకుడిని

# అరెస్ట్ చేయాలి

**జర్నలిస్టు సంఘాల నాయకులు డిమాండ్**

**కడప ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా మకువా మండలానికి చెందిన ప్రజాశక్తి విలేఖరి రామారావు పై దాడి చేసిన టిడిపి మండల నాయకుడు





వేణుగోపాల్ నాయుడు ని అరెస్టు చేయాలని జర్నలిస్టు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కడప కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ప్రజా పరిష్కారల వేదికలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే అధ్యక్షులు రామ సుబ్బారెడ్డి,వీడియో అండ్ ఫోటో జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసులు,ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్ రాజు,ప్రధాన కార్యదర్శి నూర్ బాషా,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షులు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి దాడి చేసిన వేణుగోపాల్ నాయుడు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా రోడ్డు పనుల దగ్గరికి వెళ్లిన విలేఖరిని దుర్భాషలాడి చేయి చేసుకోవడం దారుణమని పేర్కొన్నారు. చంపుతానని, భార్యా బిడలకు దూరమవుతావని బెదిరించడం సమంజసం కాదని చెప్పారు. మిగిలినవారు మౌనంగా ఉంటే నువ్వు ఎవడివిరా రాస్తావు అంటూ పూనకం వచ్చిన తరహాలో రెచ్చిపోవడం అందరూ గమనించారని తెలిపారు. అసాంఘిక, అనాగరిక శక్తులను అదుపులోకి తీసుకుని పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోరారు. విలేఖరి ప్రాణానికి భద్రత కల్పించడంతోపాటు దాడి ఘటనకు సంబంధించి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు రామానుజుల రెడ్డి, శ్రీనివాసులు, సిద్దయ్య, నారాయణ, రాఘవ, దుర్గాప్రసాద్, సుదర్శన్, ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నితిన్, సత్యం, ఎలక్ట్రానిక్ మీడియా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉమామహేశ్వరి, కెమెరామెన్స్,ఫోటోగ్రాఫర్లు,వివిధ పత్రికల ప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యానికి అత్యంత ప్రాధాన్యత

**ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు రఘురామ్**

**జగ్గయ్యపేట ఫిబ్రవరి17 సూర్య న్యూస్** ఆరోగ్యం –ఐశ్వర్యం ఆనందకర సమాజ నిర్మాణమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం



పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. సోమ వారం ఆయన కార్యాల యంలో కొందరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆస్పత్రి ఖర్చులు వారికి భారం కాకుండా ఉండేందుకు ప్రజా వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలోని పేద ప్రజలందరికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మెరుగైన వైద్య సహాయం అందిస్తున్నారని ఈ సందర్భంగా మాట్లాడుతూ రఘురామ్ అన్నారు. జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామానికి చెందిన బండి బసవరాజుకు రూ 73079 చెక్కును, బండి వీరయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ 74646 చెక్కును ఇరువురికి ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా జానకి రామయ్య, మాజీ సర్పంచ్ పసుమర్తి జగ్జీవన్ ,నియోజకవర్గ ఎస్టీ సెల్ నాయకులు మోడు రాంబాబు,నాయకులు బండి వంశీ,బండి నరేష్,ఎల్లా నరేష్ ,బనావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# వెలగని వీధి దీపాలు.. అధికారుల నిర్లక్ష్యం

**బిజెపి నేత గాలి హరిప్రసాద్**

**వేంపల్లె ఫిబ్రవరి17సూర్య న్యూస్:** అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల వేంపల్లె పట్టణంలోనీ ప్రధాన రోడ్లపై ఉన్న వీధి దీపాలు వెలగడం లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి



గాలిహరిప్రసాద్ వాపోయారు. సోమవారం స్థానిక బిజెపి నేతల తో కలిసి విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్ల విస్తరణ పనుల నిమిత్తం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇంతవరకు పంచాయతీ అధికారులు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయలేదన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రజల నుంచి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ, మౌలిక వసతులు కల్పించడంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఈశ్వర్ రెడ్డి, దొంతుసుమన్, సునీల్, నాగరాజు, సురేష్, నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

**జగ్గయ్యపేట ఫిబ్రవరి17 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట నుండి చిల్లకల్లు వెళ్ళే రోడ్డులో తొర్రగుంటపాలెం,దుర్గాపురం రోడ్డు సెంటర్లో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ



ప్రతిష్ఠాపనకు ఈనెల 19న భూమి పూజ నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు.దీనికి సంబంధించి సోమవారం స్థానిక ధరనికోట విశ్రాంత ఉద్యోగుల భవనం లో హిందూ చైతన్య వేదిక కు చెందిన పబ్బతి నరేంద్ర,పిన్నం వెంగళరావు,సంకా భాస్కరరావు మీడియా సమావేశం నిర్వహించారు.భూమి పూజ కార్యక్రమంలో పూజ్య స్వాములు,పుర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.అదే రోజు ఉదయం బైక్ ర్యాలీ ఉంటుందని అన్నారు.జూన్ 9న హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా శివాజీ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని తెలియజేశారు.

# సర్వేలు పకడ్బందీగా నిర్వహించండి

**స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించండి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఎంపీడీవోలు, ఈఓఆర్ డిలు, మండల స్పెషల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమలుపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చి పారిశుధ్యం పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నంద్యాల పట్టణంలోని రైతు నగరం, చాపిరేవుల, బొమ్మలసత్రం, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ తదితర ప్రాంతాల్లో సుందరీ కరణ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నంద్యాల నుండి గిద్దలూరు వెళ్లే రోడ్డులోని ఖాళీప్రదేశాలన్నీ పారిశుద్ధ్యంతో నిండి ఉన్నాయని తొలగింపుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల అధికారులను ఆదేశించారు. మండలాల్లో రోడ్లపైనే చెత్త వెయ్యకుండా అన్ని దుకాణాల వద్ద తడి చెత్త-



పొడి చెత్త వేరువేరుగా వేసేలా డస్ట్ బిన్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. డస్ట్ బిన్లు ఏర్పాటు చేయకపోతే సంబంధిత దుకాణాలకు అపరాధ రుసుం వేయాలన్నారు. కలెక్టరేట్లో ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను ఆదేశించారు.గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేలు అధ్వానరీతిలో ఉన్నాయని పకడ్బందీ సర్వేల గణనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో 20,500 గృహాలకు హౌస్ హోల్డ్ జియో టాగింగ్ పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్, బేతంచెర్ల మున్సిపాలిటీలో అధికంగా పెండింగ్లో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగుల మ్యాపింగ్ కి సంబంధించి 492 మంది ఉద్యోగుల మిస్సింగ్ డేటా పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈ యూనిట్లకు సంబంధించి 30,000 యూనిట్లు పెండింగ్లో ఉన్నాయని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కంప్యూటీకరణ పూర్తి చేయించాలన్నారు. సచివాలయ సిబ్బంది పనివేళల ఇన్/అవుట్ హాజరులో తేడాలు న్నాయని ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సచివాలయ సిబ్బంది హాజరుతో పాటు నిర్దేశించిన సర్వేలు పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేల ఆధారంగానే పాలసీ విధానాలను రూపొందించాల్సి ఉంటుందని చేపట్టిన సర్వే పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను మున్సిపల్ కమిషనర్లు ఆదేశించారు. బాల సంజీవిని యాప్ లో 16 వేల మంది చంటి పిల్లల ఆధార్ పెండింగ్లో ఉన్నాయని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడిని ఆదేశించారు.

# సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్**

**కర్నూలు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్ తెలిపారు.సోమవారం స్థానిక బుధవారపేట, ఇందిరాగాంధీ నగర్ లో కోకో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పునరుద్ధరించిన అంగన్వాడి కేంద్రాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో జిల్లలోపలు రకాల అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని తెలిపారు ..పలు మల్టీ నేషనల్ కంపెనీలతో సమావేశమై సందర్భాలలో కర్నూలు జిల్లాలో కూడా సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరామన్నారు..అందులో భాగంగానే కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో పలు రకాల అభివృద్ధి పనులు చేశారన్నారు.. ప్రభుత్వ సర్వజన వైద్య శాలలో అదనంగా 2 మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు, అంగన్వాడి కేంద్రాల అప్గ్రేడేషన్ పనులు చేయడం జరిగిందని మంత్రి కో కో కోలా కంపెనీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. రాయలసీమ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ ఎక్కువ శాతం పరిశ్రమలు వచ్చేందుకు ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.. ఇప్పటికే 8 నెలల్లో దాదాపు 6 లక్షల కోట్ల పైన పెట్టుబడులకు కమిట్మెంట్ అవ్వడం జరిగిందన్నారు.. దాదాపు 5 సంవత్సరాల్లో











చేయాల్సిన పనులు కేవలం 8 నెలల్లోనే చేశామని, దీనికి ముఖ్య కారణం రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు అన్నారు. సూపర్ 6లో ఇచ్చిన హామీలన్నటిని అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గారు చర్యలు తీసుకుంటున్నా రన్నారు.. రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సదరం క్యాంప్, ఓపి విభాగం వద్ద 2 మినరల్ వాటర్ ప్లాంట్లు, 2 చెత్త సేకరణ ఎలెక్ట్రిక్ వాహనాలను, అంగన్వాడి భవనాల పునరుద్ధరణ వంటి పలు రకాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మంత్రి కృషి చేస్తున్నారని, రానున్న రోజుల్లో జిల్లాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు.తొలుత మంత్రి, కలెక్టర్ బుధవారపేట లోని పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించి కాసేపు చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం కో కో కోలా కంపెనీ ఆధ్వర్యంలో సేల్స్ అండ్ మార్కెటింగ్, డిజిటల్ లిటరసీ అంశాల్లో శిక్షణ ఇచ్చిన విద్యార్థులకు, మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కర్నూల్ ఆర్టీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కోకో కోలా కంపెనీ మేనేజర్ ముకుంద్ త్రివేది, తదితరులు పాల్గొన్నారు.

### భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారిని

# దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**పోలవరం ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** పట్టిసీమలోని భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కె. వెట్రి




సెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి ఆలయ ఈవో, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలు, మంగళ వాయి ద్యాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు అంతరాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి కలెక్టర్, జేసీలకు దుస్సాలు వాళ్లతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలు అర్చకులు అందించారు. జంగారెడ్డిగూడెం ఆర్డీవో వెంకటరమణ, డిపిఓ అనురాధ, ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ వీరభద్ర రావు, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆర్. విజయ రాజు , ఆలయ ఈవో ఎం. ఎస్. శర్మ, సర్పంచ్ శ్రీరామ్ మూర్తి, తాసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు

# సీఎంకు ఆహ్వానం

**మహానంది ఫిబ్రవరి 17సూర్య న్యూస్:** శ్రీశైలం, మహానంది పుణ్యక్షేత్రాలలో జరిగే మహ శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి స్వామి అమ్మవార్ల బ్రహ్మోత్స వాలకు రావాలని ఆహ్వానించారు.



సోమవారం విజయవాడలోని వెలగపూడి కార్యాలయంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆలయ ఈవోలు, స్వామి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికలు అందజేసి ఆహ్వానించారు. ముందుగా సీఎంని ఈవోలు శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి అమ్మవార్ల జ్ఞాపికలను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఆలయాల్లో జరిగే అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రి ఎమ్మెల్యే, ఈవోలతో చర్చించారని ఆలయ అధికారులు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి-4 (ప్రభుత్వ- ప్రైవేటు- ప్రజల భాగస్వామ్య) విధానంతో నియోజకవర్గ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి నియోజకవర్గ, మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల




మేరకు స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ లో భాగంగా నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందుకోసం ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. జీరో పావర్టీ, ఉద్యోగాల సృష్టి, నైపుణ్యత పెంపు, రైతు సాధికారత, త్రాగునీటి రక్షణ, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, స్వచ్ఛ ఏపీ, మానవ వనరుల వినియోగం, శక్తి వనరుల నిర్వహణ, సాంకేతిక జ్ఞానం పెంపు తదితర పది సూత్రాల అనుసంధానంతో నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. పి-4 విధానంపై ప్రభుత్వ ఆలోచనలను ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాలని మండల తాసిల్దారులను, ఎంపీడీవో లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి వేణు గోపాల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికపై వివరించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### నటుడు శివాజీ ఔత్సాహిక యువతను సినీరంగంలో ప్రోత్సహించడం

# అభినందనీయం : మాజీమంత్రి ప్రత్తిపాటి

**ఏపీ స్టేట్ బ్యూరోఫిబ్రవరి 17సూర్య న్యూస్** తనను గొప్పవాడిని చేసిన చిత్రపరిశ్రమ పురోభివృద్ధికి నటుడు శివాజీ తనవంతు సేవ చేయడం, ముఖ్యంగా ఆసక్తి ఉన్న





యువతను సినీరంగంలో ప్రోత్సహించడం చాలా గొప్ప విషయమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నటుడు శివాజీ స్వగ్రామం గొరిజవోలులో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్-2 బ్యానర్ పై నిర్మిస్తున్న నూతన చిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొత్త చిత్రం నిర్మాణంలో నూతన నటీనటుల్ని ప్రోత్సహిస్తున్న శివాజీకి అభినందనలు తెలియచేసిన ప్రత్తిపాటి, యువత తమకు నచ్చిన రంగంలో రాణించాలంటే ఆసక్తి ఒక్కటే సరిపోదని, కృషి..పట్టుదల.. సమయస్ఫూర్తి కూడా అలవరుచుకోవాలన్నారు. గుర్రం స్వాములు నిర్మాణసారథ్యంలో ప్రారంభమైన కొత్త చిత్రం త్వరితగతిన షూటింగ్ పూర్తిచేసుకొని థియేటర్లలో తెలుగుప్రజల్ని మెప్పించాలని పుల్లారావు ఆకాంక్షించారు. చిత్రయూనిట్ కు ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పిన ప్రత్తిపాటి నియోజకవర్గంలో వారంపాటు జరిగే చిత్రీకరణకు తగిన సహాయసహకారాలు అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్ సుధీర్, కెమెరా మెన్ రీత్విక్ మరియు చిత్ర బృందంతో పాటు, గొరిజవోలు గ్రామస్తులు, నటుడు శివాజీ అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, షేక్ టిడిపి కరీముల్లా, మద్దూరి వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గట్టినేని రమేష్, బ్రహ్మయ్య, వాలేటి హిమమాంతరావు తదితరులున్నారు.

### అవినీతి రహిత ఆంధ్ర ప్రదేశ్...

# చూడాలన్నదే మాధ్యేయం

**అవినీతి నిర్మూలనలో పాత్రికేయుల పాత్ర కీలకమన్నారు**

**అశోక చక్రం రావడం... ఆంధ్రప్రదేశ్ టీంకు గర్వకారణం**

**నేషనల్ యాంటీ కరప్షన్ & ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి రోజా షేక్ , ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాధుగుండు ఈరన్న**

**ఎమ్మిగనూర్ టౌన్ ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** పట్టణమునందు రాఘవేంద్ర కాలనీ యందు టీజే ప్రకాష్ రావు నివాసము నందు నేషనల్ యాంటీ కరప్షన్ %ం% ఆపరేషన్ కమిటీ ఆఫ్



ఇండియా జాతీయ అధ్యక్షులు రాజేష్ శుక్ల జి ఆదేశాల మేరకు సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నేషనల్ యాంటీ కరప్షన్ అండ్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి రోజా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ టీంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అవినీతి నిర్మూలల్లో ప్రతి ఒక్కరు పాత్ర పోషించాలన్నారు. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జ్ మాదిగుండు ఈరన్నకు అశోక్ చక్రమును బ్యాడ్జ్ ప్రధానము చేశారు. ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనలో పాల్గొని అవినీతిని నిర్మూలించడంలో పాత్ర పోషించాలన్నారు. దీనిలో పాత్రికేయుల పాత్ర చాలా ముఖ్యమన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ టీజే ప్రకాష్ రావు చేతులమీదుగా సర్టిఫికెట్స్ ఐడి కార్డులు మరియు సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది. అవినీతి రహిత ఆంధ్ర ప్రదేశ్ ను చూడాలన్నదే తమ ప్రధాన ఆశయమని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు రాబియా, మహారాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా, ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ ,జిల్లా ప్రెసిడెంట్ దస్తగిరి, వైస్ చైర్మన్ సంతోష్ కుమార్, మోహన్ రెడ్డి, ఛాయా వీరేష్, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున రావు, వడ్డే ఆంజనేయులు, బండ సోమశేఖర్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### కూటమి అభ్యర్థికి మద్ధతుగా...

# ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం





**చాగల్లు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** ఉమ్మడి గోదావరి జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతుగా సోమవారం నాడు చాగల్లు మండలంలోని చాగల్లు పరిధిలో ఉన్న నేలటూరు హైస్కూల్, సచివాలయం ఉద్యోగులు, ఉపాధ్యా యులను, మరియు గౌరిపల్లి గ్రామంలో ఉన్న జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగులను, సచివాలయాలలో ఉద్యోగులను కలిసి వారి ఓటు కూటమి అభ్యర్థి అయిన పేరాబత్తుల రాజశేఖరంకి వేసి గెలిపించ వలసిందిగా కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు కోరారు ఆయన వెంట చాగల్లు మండల టీడీపీ అధ్యక్షుడు నాదెళ్ల శ్రీరామ్, తాళ్ళూరి ప్రసాద్ శ్రీను, గద్దే సత్యనారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

### మంత్రికి..ముదిగుబ్బఎంపీపీఆదినారాయణ

# భూ వివాదానికి సంబంధంలేదు

**: బీజేపీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్**



**గోరంట్ల ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** మంత్రి సత్య కుమార్ కు... ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ భూ వివాదానికి సంబంధంలేదని, మంత్రి సత్య కుమార్ యాదవ్ అనుచరుడు దందా అంటూ ఓ ప్రధాన పత్రికల్లో వార్తలు వ్రాయడం పై శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జి యం శేఖర్ తీవ్రంగా ఖండించారు, గత 5,6 సంవత్సరాల క్రితం కియా ఫ్యాక్టరీ దగ్గర ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ కు సంబంధించిన భూ వివాదం నడుస్తోందన్నారు, దీనికి మంత్రి సత్య కుమార్ యాదవ్ కి ఎలాంటి సంబంధం లేధని, బీజేపీ పార్టీ ఓ క్రమశిక్షణతో కూడిన పార్టీ అని, దందాలు, దౌర్జన్యాలు లాంటి పనులు పార్టీ పేరు ఎవరు చెప్పి చేసినా క్షమించేది లేదని స్పష్టం చేశారు. ఈ మధ్య ఎన్నికల ముందు ఆదినారాయణ పార్టీ లో చేరారని పార్టీ గెలుపు కోసం శ్రమించాడని, పార్టీ నాయకుడిగా ఉన్నారు కానీ ఆయన వ్యక్తి గత వ్యాపార విషయాల కు సంబంధించిన గతంలో ఆయన కొనుగోలు చేసిన భూమిలో వివాదం జరిగితే దానికి బిజెపి పార్టీ కి, బీజేపీ మంత్రికి సంబంధం ఏముంటుందని ప్రశ్నించారు. అవాస్తవాలు జరిగే ప్రతి దానికి మంత్రిపై,బిజెపి పార్టీ పై బురద చల్లడం మంచిది కాదన్నారు.

# అంగన్వాడీ వేతనాలు పెంచి,గ్రాట్యుటీ అమలు చెయ్యాలి

**కుక్కునూరు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేసి, సమ్మె డిమాండ్లును అమలు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం నాడు అంగన్వాడీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో కుక్కునూరు ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం సిడిపిఓ లక్ష్మికుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ, మన రాష్ట్రంలో పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు, అనేక సేవలు అందిస్తున్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తున్నప్పటికి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని అన్నారు. అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించారు, సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు 2024 జూలై లో వేతనాలు పెంచుతాము, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీలకు కనీస వేతనం




రూ.26000/-లు ఇచ్చి, గ్రాట్యుటీ అమలు చెయ్యాలని, రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను పాపులేషన్ తో సంబంధం లేకుండా మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని, సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలిగించాలని, పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలి. అన్నియాప్లు కలిపిఒకేయాప్ మార్పు చేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని, మెనూచార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సరఫరాచెయ్యాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ కనీసం 3నెలలు ఇవ్వాలని,ప్రీ స్కూల్ బలోపేతం చేయాలి. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి. 5 సంవత్సరా ల్లోపు పిల్లలందరూ అంగన్వాడీసెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలని, ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని సాయికిరణ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ ధర్నా లో అంగన్వాడీలు అన్నపూర్ణ, రాధ, మంగ, రమణ, విమల, నాగమణి, మాధవి, తులసి, శ్రీలత, గౌరీ, గౌతమి, వసంత తదితరులు పాల్గొన్నారు.

# క్షయ (టీబీ) నివారణ పై అవగాహన

**నిక్షయ్ శివార్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన డాక్టర్ దుర్గాభవాని**

**పినపాక ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** మండలం లో అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిక్షయ్ శివార్ క్షయా నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని పినపాక





ప్రాథమిక ఆసుపత్రి వైద్యురాలు దుర్గ భవాని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా పినపాక మండలం లోని ఏడూళ్ళ బయ్యారం, పోతి రెడ్డిపల్లి, గొల్లగూడెం, రావిగుడాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి క్షయ వ్యాధి నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గ భవని మాట్లాడుతూ క్షయ వ్యాధి (టిబి) సోకిన వ్యాధి గ్రస్తులు రోజురోజుకీ శరీరమంతా బలహీనపడుతూ హస్తిపంజరంల మారుతుంటారని, అలాగే క్షయ వ్యాధి సోకిన వారికి ఆయాసం దగ్గు, ఊపిరితిత్తులు పాడై, శ్వాస బిల్చుకోవడం ఇబ్బందికరంగా మారడం, మనిషి బరువు తగ్గిపోయి రోగనిరోధకశక్తి క్షీణిస్తుందన్నారు. అయితే వ్యాధి ముదరక ముందే తగిన చికిత్స తీసుకుంటే దీని నుంచి ఉపశమనం పొందవచ్చునని అవగాహన కల్పించారు. క్షయ వ్యాధిని కట్టడి చేయకపోవటానికి ప్రధాన కారణం వ్యాధిగ్రస్థుల నిర్లక్ష్యము, అవగాహన లేమి మాత్రమేనని అన్నారు. టీబీ లక్షణాలు గుర్తించిన వెంటనే పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తే ఆదిలోనే నివారించటానికి వీలుంటుందని, అయితే చాలామంది అలసత్వం వహించటం వల్ల వ్యాధి తీవ్రత పెరిగి ప్రాణాంతకంగా మారుతోందని వివరించారు. వ్యాధి తీవ్రంగా మారితే తప్ప తమ విభాగానికి రావడం లేదని, మరికొందరు చికిత్స మొదలుపెట్టి మధ్యలోనే ఆపేయటంతో వ్యాధి పూర్తిగా నయం కావటం లేదన్నారు. ఇప్పటికైనా క్షయ వ్యాధిగ్రస్తులు నిర్ధారణ పరీక్షలు చేసుకొని తగిన వైద్యం పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు

**హొళగుంద ఫిబ్రవరి 17సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ లోని పాత పోలీస్ స్టేషన్ ఎదురుగా పేపర్ స్వామి స్టేషనరీ అంగడి వద్ద చలివేంద్రాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన పేపర్ స్వామి కుమారుడు శివ మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి నిరంతరాయంగా తమ తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ప్రతి ఒకరు వేసవిని




దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపు చేయాలని, ఒక్క బొట్టు నీరు కూడా వృధా చేయకుండా వేసవిలో దప్పిక కొన్న వ్యక్తికి నీరు అందించినట్లయితే దప్పిక కొన్న వ్యక్తికి బంగారపు బస్తాను అందించినట్లు అవుతుందని , అందుకే ప్రతి ఒక్కరూ అందుకే ప్రతి ఒక్కరూ వేసవిలో నీటి బొట్టును సైతం పొదుపు నీటి చుక్కను సైతం వృధా చేయకుండా పొదుపు చేసి రాబోయే తరాలకు శుద్ధమైన జలాన్ని అందించాలని నిర్వాహకుడు శివ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడితోపాటు సెల్ఫోన్ ముజమ్మిల్, హమాలీ పులి దేవన్న, ఫోటోగ్రాఫర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

### 15 రోజులకు ఒకసారి...

# బ్లీచింగ్ పౌడర్ వేయండి

**మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి**

**సి.బెళగల్ ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక చెరువును మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి పరిశీలించారు. చెరువు నుండి గ్రామానికి నీటిని సరఫరా చేసే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని 15 రోజులకు ఒకసారి బ్లీచింగ్ పౌడర్ వేయాలని, వచ్చే ఎండా కాలానికి నీటిని నిల్వ ఉంచే




విధంగా చూసుకోవాలని మీరు తక్కువ వస్తే ఆర్డబ్ల్యూ అధికారుల సహకారం తీసుకొని నీటిని నిల్వ ఉంచే విధంగా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి. బెలగల్ గ్రామ సర్పంచ్ ఎండి పాండురంగన్న తదితరులు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు

# సీఎంకు ఆహ్వానం

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** శ్రీశైలపుణ్యక్షేత్రంలో జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడుని, తప్పక రావాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మరియు శ్రీశైల దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు లు ఆహ్వానించారు. సోమవారం విజయవాడలోని వెలగపూడి కార్యాలయంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఈవో, స్వామి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలకు రావాలనిఆహ్వాన పత్రికలు అందజేసి ఆహ్వానించారు. ముందుగా సీఎంని ఈవో శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి అమ్మవార్ల జ్ఞాపికలను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఆలయంలో జరిగే అభివృద్ధి పనులను గురించి ముఖ్యమంత్రి ఎమ్మెల్యే, ఈవోతో చర్చించారని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

**జగ్గయ్యపేట ఫిబ్రవరి17 సూర్య న్యూస్ :** గరికపాడు డాక్టర్ కేఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా హరిజన (ఎస్సీ) రైతులకు, యువత కు ప్రకృతి వ్యవసాయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు..దీంట్లో భాగంగా మొదటి రోజు సహజ/ ప్రకృతి వ్యవసాయం మూల సూత్రాలు,నేల




ఆరోగ్య పరిరక్షణ, వాన పాముల ఎరువు తయారీ అంశాల మీద శిక్షణ అధికారి/ శాస్త్రవేత్త డాక్టర్ పి ఎన్ శివప్రసాద్ (సేద్య విభాగము) ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికే సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# మిర్చిపంటకు కనీస మద్దతు ధర ప్రకటించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్**

**దేవనకొండ ఫిబ్రవరి 17సూర్య న్యూస్ :** ఆరుగాలం కష్టపడి పండించి పంట అవసరాలు తగ్గట్టు అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టి పండించిన మిర్చి పంటను అరకోర రేటుకు రైతులు నుండి వ్యాపారులు కొంటున్నారని కనీస మద్దతు ధర రైతుకు వచ్చేటట్లు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ బాషా అధ్యక్షతన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ ,సీనియర్ నాయకులు బజారి, మహబూబ్ బాషా లు మాట్లాడుతూ ఖరీఫ్ ,రబీ సీజన్లో మండలంలో 4 వేల ఎకరాలలో మిర్చి సాగు చేశారని మిర్చి సాగుకు పెట్టుబడులు చాలా విపరీతంగా వస్తాయని అయినా ఆశతో రైతు పెట్టుబడులు పెట్టి కాయకష్టం చేసి పంటను పండించిన అనంతరం మొక్కుబడిగా క్వింటంకు 8 వేల నుండి 11 వేల రూపాయల ధర పోవడం వలన రైతుకు





దిక్కుతోచని పరిస్థితి కనపడుతుందని ఈ పరిస్థితిలో ప్రభుత్వం జోక్యం చేసుకొని మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు బ్యాడిగా రకం మిర్చి క్వింటానికి 50 వేలు గుంటూరు మిరప కు 25 వేలు మద్దతు ధరగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు మిరప వేసిన నష్టపోయిన రైతాంగానికి ఎకరాక లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని కోరారు రైతుల అప్పులు పాలు అయిన నేపథ్యంలో బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు రైతు లేనిదే రాజ్యం లేదు అనేటటువంటి నాయకులు మిర్చి రైతుల తరఫున మాట్లాడాలని వారి కోసం రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో లేదని దాటవేత ధోరణి అవలంబిస్తూ రైతును తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు రైతులకు గిట్టుబాటు ధర వచ్చేటట్లు ప్రభుత్వం జోక్యం చేసుకొని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు లేకుంటే రైతుల మరింత అప్పుల్లో కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులు గురికావాల్సి ఉంటుందని వాపోయారు పేర్కొన్నారు రైతుల కష్టాలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు ,కార్మిక సంఘం నాయకులు పాండు, లక్ష్మిరెడ్డి, సుధాకర్, రవీంద్ర, లోకయ్య, నాగేంద్ర, బలరాముడు, రాముడు, మహేష్ అదేవిధంగా వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 18 ఫిబ్రవరి, 2025

### జిల్లా ఎస్పీ ఆదేశాలతో ... పామిడి మండలం ఖాదర్ పేట, దేవరపల్లి, కోనాపురం గ్రామాలలో డిజిటల్ వాహనాల ద్వారా

# సైబర్ మోసాలపై అవగాహన

**అనంతపురం ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో ... పామిడి మండలం ఖాదర్ పేట, దేవరపల్లి, కోనాపురం గ్రామాలలో పోలీసులు సైబర్ సురక్ష (మన భద్రత-మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా డిజిటల్ వాహనాల ద్వారా సైబర్ మోసాలపై ఈరోజు అవగాహన చేశారు. ముఖ్యంగా ... డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / క్రిప్టో/ స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్/ యూపీఐ ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్ / టాస్క్ /జాబ్ ఫ్రాడ్ ... ఏపీకే / లింక్ / మెసేజీ ఫ్రాడ్... ఏ ఈ. పి. ఎస్. ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయించి వివరించారు. సైబర్ మోసాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అర్థమయ్యేలా వీడియోలు ద్వారా చైతన్యం చేశారు. ఆయా గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసగాళ్ళ బారినపడితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు



### కదిరి UPHC రాజీవ్ గాంధీ నగర్

# ఆకస్మికంగా తనిఖీ చేసిన డాక్టర్ నివేదిత

**కదిరి ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** కదిరి పట్టణం లోని రాజీవ్ గాంధి నగర్ నందు యూ. పి. హెచ్. సి. ని డిస్టిక్ ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ నివేదిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ చేసి సిబ్బంది హాజరు ను, రికార్డ్స్ ను తనకి చేశారు అలాగే ఎన్. సి డి-సి డి 3.0 సర్వే పక్కాగా సాగాలని ప్రభుత్వం ఈ కార్యక్రమమును ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందని జాగ్రత్తగా సర్వే చేయాలని ప్రజలకు కాన్సర్ పై అవగాహన పెంపొందించాలన్నారు, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై జాగ్రత్తలు పాటించాలన్నారు,వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పౌష్టిక ఆహారంపై చైతన్యపరచాలన్నారు, అనంతరం ఎంపీయుపి స్కూల్ మశానంపేట ఎన్ డి డి ప్రోగ్రామ్ మాఫ్ అఫ్ డే లో పాల్గొనడం జరిగింది పిల్లల కు ఆల్బెండిజల్ టాబ్లెట్ లు ఎలా తీసుకోవాలి, చేతులు ఏ విధంగా శుభ్రపరుచుకోవాలని విషయాలు గురించి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో యూ పి హెచ్ సి డాక్టర్ లిఖిత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఎం.వీరనారమ్మ, ఎన్టిసిపి (ఎస్ డబ్ల్యు )శమంతకమణి, సి ఓ వనజ, డీఈవో కిరణ్, ఏఎన్ఎం , ఆశ వర్కర్ సిబ్బంది పాల్గొన్నారు





### సెంట్రల్ యూనివర్సిటీని ఆకస్మిక తనిఖీ చేసిన

# ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు చాలా బాధాకరం : ఎంపీ అంబికా**

**వైస్ ఛాన్సలర్ ఎస్.ఏ. కోరి మరియు బాధ్యతారహితంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై తగు చర్యలు తీసుకుంటాం: ఎంపీ అంబికా**

**అనంతపురం ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** – జంతలూరులోని సెంట్రల్ యూనివర్సిటీ నందు గత కొన్ని రోజులుగా విద్యార్థులు మౌలిక సదుపాయాల కల్పన లో భాగంగా యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యం గురించి విద్యార్థులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ, శింగనమల శాసన సభ్యులు బండారు శ్రావణితో కలిసి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. – ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో స్వయంగా వారి సమస్యలు తెలుసుకుని మీడియా ముఖంగా మాట్లాడారు. యూనివర్సిటీ లో మౌలిక సదుపాయాల కల్పనలో యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదంటూ, నిన్న జరిగిన సంఘటన మొదటి సారి కాదని, ఇదే సంఘటన డిసెంబర్ 8 న కూడా జరిగిందని,ఈ విషయం మీద అప్పుడు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారికి మరియు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారికి లేఖ రాశానని తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా ఈ సమస్యను మరొకసారి సంబంధిత కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి వైస్ ఛాన్సలర్ ఎస్.ఏ.కోరి నిర్లక్ష్యం మీద, గతంలో జరిగిన సంఘటన పట్ల బాధ్యతారహితంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.అలానే విద్యార్థుల భద్రతా దృష్ట్యా సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి భద్రత విషయంలో తగిన సూచనలు చేయడం జరిగింది. 24 గంటలు సీసీటీవీ ద్వారా నిఘా ఉంచాలని, అలాగే విద్యార్థులకు భోజన విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేని పక్షంలో కాంట్రాక్టర్ ను మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. యూనివర్సిటీలో నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించడం జరిగింది.



## సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ ఉద్యోగులు ధర్నా

**మడకశిర ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సిడిపిఓ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. మడకశిర, గుడిబండ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ ఉద్యోగులు ఆయా ప్రాజెక్ట్ కార్యాలయాల వద్ద, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి స్థానిక సిడిపిఓ నాగమల్లేశ్వరి, తాసిల్దార్ కరుణాకర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉద్యోగుల సంఘం నాయకులు ఉషారాణి, శ్రీదేవి, నాగమణి, పద్మ తదితరులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రాలలో పని చేస్తున్నామని అయితే తమకు పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. అంగన్వాడి ఉద్యోగుల కనీస వేతనం 26వేల రూపాయల పెంచాలని, గ్రాజుటీ అమలు చేయాలని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, హెల్పర్లకు నిర్దిష్టమైన మార్గదర్శకాలను రూపొందించి పదోన్నతులు కల్పించాలని, అంగన్వాడి ఉద్యోగులందరికీ ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల వారికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తమకు సమితం వర్తింపచేయాలని విధులు నిర్వహిస్తూ చనిపోయిన అంగన్వాడి ఉద్యోగుల వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, అద్దె భవనాలలో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాల అద్దె బకాయిలు, అంగన్వాడి ఉద్యోగుల టిఏ, డి ఎ లు వెంటనే మంజూరు చేయాలని, అంగన్వాడి ఉద్యోగులకు యాప్లు అన్ని ఒకే యాప్ కిందకు తీసుకొని రావాలని, పెండింగ్ లో ఉన్న సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మెసే చార్జీలు పెంచాలని, అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని, అంగన్వాడి ఉద్యోగులకు వేతనంతో కూడిన మెడికల్ లీవులు అమలు చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక సిడిపిఓ నాగమల్లేశ్వరి, శాంతా లక్ష్మీ లకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో ఆయా ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.



### కర్ణాటక అడిషనల్ చీఫ్ సెక్రటరీని మెగా జాబ్ మేళాకు...

# ఆహ్వానించిన నిర్వాహకుడు దుర్గాప్రసాద్

**హొళగుంద ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** ఈనెల 20వ తేదీన ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించబడే మెగా జాబ్ మేళాకు తప్పకుండా విచ్చేయాలని నిర్వాహకుడు దుర్గాప్రసాద్ కర్ణాటక అడిషనల్ చీఫ్ సెక్రటరీ బిహెచ్ అనిల్ కుమార్ ఐఏఎస్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉండటం వల్ల నిరుద్యోగులు నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఉండేందుకోసం తమవంతుగా ఎంతో శ్రమించి ఈనెల 20వ తేదీన ఎన్నో కంపెనీల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయటం జరిగిందని ఈ అవకాశాన్ని నిరుద్యోగులు తప్పకుండా సద్వినియోగం చేసుకొని, జీవితంలో ఉద్యోగులుగా స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ఈ మెగా జాబ్ మేళాకు ఆంధ్ర కర్ణాటక తెలంగాణ ప్రాంతాల నుండి ఎన్నో ఉన్నత పదవులలో ఉన్న అతిరథ మహారథులు కూడా ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని ఆయన పేర్కొన్నారు. మెగా జాబ్ మేళాలో నిరుద్యోగులు పాల్గొని వివిధ కంపెనీలో వారికి ఉన్న అర్హతలను బట్టి కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి వారికి ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు కల్పించబడతాయని ఆయన సూచించారు ఈ అవకాశాన్ని నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో ఉన్న నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్లముడికి సర్పంచ్ తనయుడు రమేష్ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



### రైతులకు మధ్యతరగతి కుటుంబాలకు

# అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం

**పామిడి ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఐ, సిపిఎం మండల పార్టీల ఆధ్వర్యంలోసోమవారం ఆర్టీసీ బస్టాండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా చేపట్టి అనంతరం ఎద్దులపల్లి ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి సిపిఎం డివిజనల్ కార్యదర్శి భజనత్రి శ్రీనివాసులు సిపిఐ సిపిఎం సీనియర్ నాయకులు రహీం అనిమిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి 12వ బడ్జెట్లో 50 లక్షల 65 వేల 345 కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇందులో మధ్యతరగతి ఉద్యోగస్తులకు మాత్రం ఉపశమనం కలిగింది. దేశ అభివృద్ధి జరిగేలా బడ్జెట్ ప్రవేశపెట్టాలి అనుకుంటే ,కేంద్రం తిరోగమనానికి అభివృద్ధి జరిగేటట్టుగా పెట్టింది. వ్యవసాయంపై ఆధారపడిన దేశం మన భారతదేశం, అలాంటి దేశానికి రైతులు పండించిన పంటకు అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా బడ్జెట్లో స్థానం ఇవ్వాలి. అలాగే వలసలు పోకుండా, ఆకలి చావులు లేకుండా ప్రజల జీవించాలి అంటే ఉపాధి హామీ పనిని ఎక్కువ సంఖ్యలో జాబ్ కార్డు లు ఇవ్వాలి. అలా కాకుండా 22, 23 ,24 సంవత్సరాల లో 8 లక్షల 46వేల 597 వందల జాబు కారులను తొలగించారు .దీని అర్థం ఉపాధి హామీ పనిని పూర్తిగా మాఫీ చేసి, బడ్జెట్ను తక్కువ అమౌంట్ను రిలీజ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంది అని మనకు తేట తెల్లమైంది. ఇది బడ్జెట్లోఎక్కడకనిపించకపోవడం చాలా బాధాకరం. 150 కోట్ల జనాభాలో ఉన్న ధనం లో 40 శాతం 118 మందితోనే ఉంది. ఇలాంటి వారికి కేంద్ర ప్రభుత్వం 14 లక్షల 46 వేల కోట్లు రుణమాఫీ చేసింది. నిత్యం మట్టిలో నలుగుతున్న రైతుకు మాత్రం అన్ని రకాల లోన్లు మాఫీ చేయలేదు. ఇలాంటి బడ్జెట్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అదేవిధంగా మన రాష్ట్రానికి వస్తే మన రాష్ట్రంలోని టిడిపి ,జనసేన వైయస్సార్ పార్టీలో ఎంపీలు మద్దతు ఉపసంహరించుకుంటే కేంద్ర ప్రభుత్వంలో ఎన్డీఏ కుప్పు కూలిపోతుంది .ఇలాంటి తరుణంలో మన రాష్ట్ర పార్టీలు విశాఖ ఉక్కు గానీ పోలవరం ప్రాజెక్టు గానీ అమరావతి నిర్మాణం గానీ కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభంగాని అసంఘటిత కార్మిక రంగ సమస్యలు పరిష్కరనికి గానీ ఈజీగా పరిష్కరించుకునే శక్తి ఉన్న కేంద్ర ప్రభుత్వానికి తలలు వంచి పని చేస్తున్నటువంటి పార్టీలుఈ దేశంలో ఏవి అంటే టిడిపి, జనసేన, వైఎస్ఆర్ పార్టీలే ఈ నాయకులు మన రాష్ట్రానికి కేటాయించిన బడ్జెట్ను చూసి తలలు ఎక్కడ పెట్టుకుంటారో వారే చెప్పాలి? అని ఈ సందర్భంగా నాయకులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్ ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నియోజకవర్గ అధ్యక్షురాలు సారాభి సిపిఐ నాయకులు చౌడప్ప ,మబ్బుస తదితరులలు పాల్గొనారు.




### కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి

# ఆలపాటిని గెలిపించండి

**:ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట ఫిబ్రవరి17 సూర్య న్యూస్** కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సోమవారం పెను గంచిప్రోలు గ్రామంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఉపాధ్యాయులకు స్థానిక నేతలతో కలిసి శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఎన్నికల కరపత్రాలను అందించి ఓట్లు అభ్యర్థించారు. సమాజానికి ప్రతిభావంతులైన పట్టభద్రులను అందించే మేధా సంపత్తి కలిగిన ఉపాధ్యాయులు, లెక్చరర్స్ ఈనెల 27న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమస్యల పరిష్కారం కోసం మొదటి ప్రాధాన్యత ఓటు ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తాతయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, కర్ల వెంకటనారాయణ, గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, కొత్తపల్లి సతీష్, చుంచు రమేష్, ముండ్లపాటి ప్రసాద్ (మాస్టారు),నల్లమోలు శివరామకృష్ణ ప్రసాద్, మాదినేని విక్రం,ముండ్లపాటి రాము, గుగులోతు రమేష్, గుండేటి సుధారాణి, పొట్టపింజర రాము తదితరులు పాల్గొన్నారు.



### అవి చిరుత పులి అడుగులు కాదు

# కుక్క జాతికి సంబంధించిన అడుగులు

**లింగాల ఫిబ్రవరి 17 సూర్య న్యూస్:** లింగాల మండలం లింగాల గ్రామంలో చిరుత పులి అడుగుజాడలు గ్రామానికి చెందిన రైతు వాసు దేవా రెడ్డి పొలం లో ఆదివారం నైట్ చిరుత పులి అడుగు జాడలు కనిపించడం తో అటవీ శాఖ అధికారుల కు తెలిపాగా సోమవారం ఉదయం అటవీ శాఖ అధికారులు వచ్చి రైతు పొలం లోని అడుగు జాడలు పరిశీలించగా ఈ అడుగులు చిరుత పులివి కాదని ఆ అడుగులు కుక్క జాతి కీ సంబంధించిన అడుగులని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ రైతులు పొలాల్లో కి వెళ్లెటపుడు జాగ్రత్తగా ఉండాలని చిరుత పులి గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు చిరుత పులి మీద అవగాహన కల్పిస్తూ చిరుత పులి ఎలా ఉంటుంది వాటి అడుగులు ఎలా ఉంటాయని కరపత్రాలు పంచుతూ చిరుత పులి అడుగుజాడలు పై లింగాల గ్రామంలో ప్రజల కు అటవీ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు శ్రీనివాస్ నాయుడు, గోపాలకృష్ణ, మహబూబ్ బాషా మరి కొంతమంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**: జిల్లా యస్.పి.జి. కృష్ణకాంత్**

**నెల్లూరు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్ :** ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి నెల్లూరు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ 93 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి. మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రీవెన్స్ లో అందుకున్న ఫిర్యాదులు ఈ విధంగా ఉన్నాయి. బాలాజీ నగర్, కోవూరు, బుచ్చి, గుడ్లూరు పరిధికి చెందిన యువకులకు, వర్క్ ఫ్రమ్ హోమ్ సాఫ్ట్వేర్ జాబ్ ఇప్పిస్తానని పొదలకూరుకి చెందిన నలగట్ల. భగవాన్ అనే వ్యక్తి నమ్మించి, ఒక్కొక్కరు వద్ద 1,60,000/- నగదు తీసుకోవడమే కాకుండా వర్ధన్ ఫైనాన్స్ కంపెనీ నుండి 3 లక్షలు వారికే తెలియకుండా లోన్ తీసుకొన్నాడని, నకిలీ జాబ్ అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చాడని, జాబ్ చేయడానికి కంపెనీ లేదని, నగదు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. బాలాజీ నగర్ పరిధికి చెందిన వ్యక్తికి, తను పొగతోటలో ఓ హాస్పిటల్ లో పని చేస్తున్నప్పుడు బుచ్చిలో వాలెంటీర్ గా పని చేస్తున్న నూర్ జహాన్ అనే మహిళ తన కుమారునికి వెటర్నటి శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి 1,25,000/- నగదు తీసుకొని 5 నెలల నుండి ఇబ్బంది పెడుతుందని, విచారించి న్యాయం చేయాలని కోరారు. నవాబ్ పేట పరిధికి చెందిన మహిళ తన భర్త కుటుంబాన్ని పట్టించుకోకుండా వేదిస్తున్నాడని, పిల్లల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని, ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించమన్నారు. టి పి గూడూరు పరిధికి చెందిన మహిళని, హరీష్ అనే వ్యక్తి పాత పరిచయంను ఆసరాగా తీసుకొని వెంటపడి వేదిస్తున్నట్లు, గతంలో ఫిర్యాదు చేసిన మార్పు రాలేదని, విచారించి న్యాయం చేయాలని కోరారు. నెల్లూరు రూరల్ పరిధికి చెందిన వృద్ధురాలిని, తన పేరు మీద ఉన్న స్థలం పత్రాలు తీసుకొని పెద్ద కొడుకు వేదిస్తున్నాడని, బాధలకు గురిచేస్తున్నాడని, విచారించి న్యాయం కోసం.. బిట్రగుంట పరిధికి చెందిన మహిళ, భార్యాభర్తల వివాదం కారణంగా కేసు ఉన్నట్లు, నా భర్త స్నేహితుడు జోక్యం చేసుకొని కేసు వాపస్ తీసుకోవాలని బెదిరిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. బాలాజీ నగర్ పరిధికి చెందిన మహిళను తన భర్త, అత్తమామలు వేధిస్తున్నారని, భర్త చెడు అలవాట్లకు లోనై బాధలు పెడుతున్నాడని, కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా యస్.పి. మహిళా స్టేషన్ డీఎస్పీ రామారావు, ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్ బి టు సిఐ శ్రీనివాసరెడ్డి మరియు కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

